

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శనివారం 08-02-2025 | సంపుటి - 21 | సంచిక -291 | రూ : 4 | పేజీలు: 8




# త్వరలోనే కుల గణనకు చట్టబద్ధత

- మంత్రివర్గ విస్తరణ ఎప్పుడనేది ఇప్పుడే చెప్పలేం
- అధిష్ఠానం నిర్ణయాన్ని బట్టి ముందుకెళ్తాం
- మోదీ ఓబీసీ కాదు...
- నాడు సీఎం పదవిని అడ్డం పెట్టుకొని లీగల్‌గా కన్వర్ట్ అయ్యారు
- కేటీఆర్‌ను, హరీశ్‌రావును అరెస్ట్ చేయాలన్న తొందరేమీ లేదు
- దిల్లీలో మీడియాతో ఇష్టాగోష్ఠిలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు

దిల్లీ: దేశంలో మరే రాష్ట్రంలో చేయని విధంగా కుల గణనను తాము పకడ్బందీగా, శాస్త్రీయంగా నిర్వహించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. చరిత్రలో ఇంత పకడ్బందీగా ఎవరూ చేసి ఉండరని, త్వరలో దీనికి చట్టబద్ధత కల్పిస్తామని ప్రకటించారు. కేసీఆర్ హయాంలో 2014లో చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో ఓబీసీల సంఖ్య ముస్లింలతో సహా 51% ఉంటే ఇప్పుడు 56.33కి పెరిగిందని తెలిపారు. అప్పటి కంటే దాదాపు 5.5% పెరిగినా ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడంలో అర్థం లేదన్నారు. 'ఇదివరకు 21% ఉన్న ఓసీల సంఖ్య ఇప్పుడు 15.79%కి పడిపోయింది. అలాంటప్పుడు ఓసీల సంఖ్య పెరిగినట్లా, తగ్గినట్లా' అని ప్రశ్నించారు. 'క్రైస్తవం అనుసరించేవారు అన్ని వర్గాల్లో ఉన్నారు. అందువల్ల దాన్ని పరిగణనలోకి తీసుకోలేదు. జైనులు, సిక్కుల్లాంటి ఇతర మతాలవారి సంఖ్య చాలా తక్కువగా ఉన్నందున వారిని ప్రత్యేకవర్గంగా లెక్కకట్టలేదు' అని తెలిపారు. పార్టీ, ప్రభుత్వ వ్యవహారాల గురించి అధిష్ఠానం పెద్దలతో చర్చించేందుకు దిల్లీకొచ్చిన ఆయన శుక్రవారం ఇక్కడ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కలిసే సమయంలో పార్లమెంట్ భవనంలో మీడియా

తరువాయి 2లో

# స్వర్ణాంధ్ర సాధనకు సహకరించండి

- విశాఖతోపాటు తిరుపతి, అమరావతిని ప్రాంతీయాభివృద్ధి హబ్‌లుగా చేయాలి
- తిరుపతి-చెన్నై-నెల్లూరులను ట్రైసిటీ చేస్తే అభివృద్ధిలో వేగం
- వికసిత్ భారత్-2047 సాధనలో దేశానికి ఏపీ మోడల్ అవుతుంది..
- నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు సుమన్ బేరీతో భేటీలో సీఎం చంద్రబాబు

అమరావతి: 'వన్ ఫ్యామిలీ, వన్ ఏఐ ప్రొఫెషనల్, వన్ ఎంటర్‌ప్రెన్యూర్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించాం. నిర్దిష్ట లక్ష్యాలతో పనిచేస్తున్నాం. ఇందుకోసం కేంద్రంతోపాటు నీతి ఆయోగ్ సహకారమూ మాకు అవసరం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. శుక్రవారం సచివాలయానికి వచ్చిన నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు సుమన్ బేరీతో ఆయన సమావేశమయ్యారు. 'స్వర్ణాంధ్ర 2047కు సహకరించండి. వికసిత్ భారత్ 2047 సాధనలో ఏపీ మోడల్‌స్టేట్‌గా నిలుస్తుంది' అని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో తాను అభివృద్ధి చేసిన జినోమ్ వ్యాలీలో ఇప్పుడు 700 కంపెనీలు కార్యకలాపాలు సాగిస్తున్నాయని, అదే స్ఫూర్తితో అత్యుత్తమ విధానాలను ఏపీలోనూ అమలు చేయనున్నామని వివరించారు. భేటీలో రాష్ట్రాభివృద్ధికి నిర్దేశించుకున్న లక్ష్యాలు, వనరులు, సవాళ్లను సీఎం వివరించారు. సచివాలయంలో సీఎం చంద్రబాబుతో భేటీ అయిన నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ బేరీ. చిత్రంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఉన్నతాధికారులు

* లక్ష్యాలివీ: ఏటా 15 శాతం వృద్ధి రేటుతో 2047కు 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను నెలకొల్పాలి.
* 42 వేల డాలర్ల తలసరి ఆదాయానికి చేరుకోవాలి.
* ఆర్థిక వృద్ధి, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలు, సుస్థిరత ప్రధానాంశాలుగా స్వర్ణాంధ్ర

తరువాయి 2లో




## వచ్చే వారమే...

# ట్రంప్‌తో మోదీ భేటీ

- 12 నుంచి అమెరికాలో పర్యటన

2లో



# మహా కుంభమేళా @ 40 కోట్లు

మహాకుంభ్ నగర్ (యూపీ): ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణీసంగమం వద్ద జనవరి 13 నుంచి కొనసాగుతున్న మహా కుంభమేళాలో పుణ్యస్నానాలు చేసిన భక్తుల సంఖ్య శుక్రవారం నాటికి 40 కోట్లు దాటినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. శుక్రవారం 48 లక్షల మంది భక్తులు విచ్చేయగా.. అత్యధికంగా మకర సంక్రాంతికి 3.5 కోట్లు, మౌనీ అమావాస్యకు 8 కోట్లు,

తరువాయి 2లో



## విధుల్లో విఫలమైతే

# కేంద్రాన్ని రంగంలోకి దింపుతాం

- యథాతథ స్థితి ఉత్తర్వులున్నా నిర్మాణాలా?
- గచ్చిబౌలిలో అక్రమ కట్టడాలను కూల్చివేయాల్సిందే
- జీహెచ్ఎంసీపై హైకోర్టు తీవ్ర అసహనం

2లో



## కేజ్రీవాల్ ఇంటికి

# ఏసీబీ అధికారులు



- ఆప్ ఎమ్మెల్యే అభ్యర్థులకు భాజపా ఎరవేస్తోందన్న ఆరోపణపై నోటీసు

దిల్లీ: అసెంబ్లీ ఎన్నికల ఫలితాల వేళ దేశ రాజధాని దిల్లీ రాజకీయాలు రసవత్తరంగా, నాటకీయంగా మారాయి. తమ ఎమ్మెల్యే అభ్యర్థులకు భాజపా డబ్బు ఎరవేస్తోందన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నేతల ఆరోపణలపై లెఫ్టినెంట్ గవర్నర్ దర్యాప్తునకు ఆదేశించారు. దీంతో అవినీతి నిరోధక విభాగం (ఏసీబీ) అధికారులు శుక్రవారం ఆప్ జాతీయ కన్వీనర్, దిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ ఇంటికి వెళ్లి నోటీసు అందజేశారు. భాజపాపై చేసిన ఆరోపణలకు ఆధారాలు, వివరాలు సమర్పించాలని కోరారు. ఆప్ ఎమ్మెల్యే అభ్యర్థులు 16 మందిని ప్రలోభపెట్టారంటూ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పెట్టిన పోస్ట్ అతనిదేనా అని కేజ్రీవాల్‌ను అధికారులు ఆరా తీశారు. ఆ 16 మంది అభ్యర్థుల పేర్లు, ఫోన్ నంబర్లు ఇవ్వాలని కోరారు. నిరాధారమైన ఆరోపణలు చేసి ఉంటే న్యాయపరమైన చర్యలు తప్పవంటూ నోటీసులో కేజ్రీవాల్‌ను హెచ్చరించారు.

# మహారాష్ట్ర ఎన్నికల్లో భారీ అక్రమాలు

- వయోజనుల సంఖ్య కంటే అధికంగా ఓటర్లు
- రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు
- ఈసీ స్పందించాలని డిమాండ్

దిల్లీ: మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భారీ అక్రమాలు చోటు చేసుకున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. లోక్‌సభ, శాసనసభ ఎన్నికల మధ్య 5 నెలల కాలంలో కొత్తగా 39 లక్షల మంది ఓటర్లు చేరడంపై రాహుల్ అనుమానం వ్యక్తంచేశారు. కొత్తగా చేరిన ఈ 39 లక్షల మంది ఎక్కడి నుంచి వచ్చారో తెలిపాలని ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం లెక్కల ప్రకారం 9.54

తరువాయి 2లో



# బంగ్లాదేశ్‌లో ఆగని విధ్వంసం, గృహ దహనాలు

ఢాకా: బంగ్లాదేశ్‌లో మాజీ ప్రధాని షేక్ హసీనా సారథ్యంలోని అవామీలీగ్ పార్టీ నేతల ఆస్తులపై ఆందోళనకారుల దాడులు, గృహ దహనాలు దేశవ్యాప్తంగా కొనసాగుతున్నాయి. దాదాపు 24 జిల్లాల్లో 'బంగబంధు' ముజిబుర్ రెహమాన్ కుడ్యచిత్రాలను తొలగించారు. భారత్‌లో ఆశ్రయం పొందిన షేక్ హసీనా బుధవారం రాత్రి పార్టీ నేతలను ఉద్దేశించి సామాజిక మాధ్యమాల ద్వారా చేసిన ప్రసంగంతో మొదలైన విధ్వంసం మూడో రోజుకూ చల్లారలేదు. శుక్రవారం తెల్లవారుజామున ఢాకాలోని బనానీ ప్రాంతంలో గల అవామీలీగ్ అధ్యక్ష మండలి సభ్యుడు షేక్ సలీం

తరువాయి 2లో



# విధుల్లో విఫలమైతే కేంద్రాన్ని రంగంలోకి దించుతాం

హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలిలో సర్వే నం.51 నుంచి 53 దాకా ఉన్న భూముల్లో అక్రమ, అనుమతుల్లేని నిర్మాణాలకు సంబంధించి తాజా నివేదికను సమర్పించాలంటూ జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్‌లకు హైకోర్టు శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. ఒకవేళ అక్రమ నిర్మాణాలను చట్టప్రకారం తొలగించలేదని తేలితే ఈ కోర్టు గౌరవాన్ని, ప్రతిష్ఠను, అధికారాలను నిలబెట్టడానికి హైకోర్టు విచక్షణాధికారాన్ని వినియోగించాల్సి ఉంటుందని.. కోర్టు ఉత్తర్వులను అమలు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని కేంద్రానికి ఆదేశాలు జారీ చేయాల్సి ఉంటుందని హెచ్చరిస్తూ విచారణను మార్చి 7వ తేదీకి వాయిదా వేసింది. గచ్చిబౌలి సర్వే నం.51 నుంచి 53లో ఉన్న 42.24 ఎకరాల్లో అక్రమ నిర్మాణాల తొలగింపునకు నోటీసులు ఇచ్చిన మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకపోవడాన్ని సవాలు చేస్తూ ఎం.యాదయ్య 2021లో, 2022లోను పిటిషన్‌లు దాఖలు చేశారు.

ఈ భూముల్లో పలువురు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. అక్రమ నిర్మాణాలను చట్టప్రకారం తొలగించాలని 2022 జులైలో ఆదేశించినా అమలు చేయకపోవడంతో యాదయ్య కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. యథాతథస్థితి ఉత్తర్వులున్నా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ అధికారులు కౌంటరు దాఖలు చేస్తూ ఎలాంటి అక్రమ, అనుమతుల్లేని నిర్మాణాలను అనుమతించలేదనడంతో తాజా పరిస్థితిపై నివేదిక దాఖలు చేయాలని గత ఏడాది ఆగస్టు 30న హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఎన్ని వాయిదాలిచ్చినా ప్రతివాదులు నివేదిక దాఖలు చేయకపోవడంతో జనవరి 10న అధికారులకు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ అయ్యాయి. ఈ పిటిషన్‌పై జస్టిస్ సి.వి.భాస్కర్‌రెడ్డి శుక్రవారం మరోసారి విచారణ చేపట్టారు. హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ఆన్‌లైన్‌లో హాజరై భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడంలోగానీ, అక్రమ నిర్మాణాల కూల్చివేతలోగానీ తన పాత్ర లేదని చెప్పారు. న్యాయమూర్తి స్పందిస్తూ ప్రతివాదిగా ఉన్న హెచ్ఎండీఏ నుంచి ఎలాంటి సమాధానం లేకపోవడంతో హాజరుకు ఆదేశించాల్సి వచ్చిందన్నారు. తదుపరి హాజరు నుంచి మినహాయింపునిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ తీరుపై న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ ప్రాథమికంగా ఆధారాలను పరిశీలిస్తే ఈకోర్టు యథాతథస్థితి ఉత్తర్వులు జారీ చేసినా, సుప్రీంకోర్టు ఉత్తర్వులున్నా అనధికారిక నిర్మాణాలను అధికారులు అనుమతించారని, వాటికి నోటీసులు ఇచ్చి చట్టప్రకారం తొలగించలేదన్నారు. విధులు నిర్వహించాల్సిన కమిషనర్ విఫలమైతే అక్రమ నిర్మాణాలను ఎవరు నియంత్రిస్తారని ప్రశ్నించారు. కోర్టులను తక్కువ అంచనా వేయొద్దు.. దిల్లీలో అక్రమంగా నిర్మించిన 32 అంతస్తుల భవనాన్ని కూల్చివేసిన విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఇలాంటి వాటిపై హైడ్రా ఎందుకు దృష్టిసారించలేదని ప్రశ్నించారు.

**పెద్దలకు ప్రత్యేక న్యాయమా?**

రాజ్యాంగంలోని అధికరణ 14 ప్రకారం అందరూ సమానులేనని, అయితే పెద్దలకు ప్రత్యేక న్యాయం అమలు చేస్తున్నారా అంటూ ప్రశ్నించారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో స్థలాల అక్రమణలను ఎలా క్రమబద్ధీకరిస్తారని ప్రశ్నించారు. 10 మీటర్ల స్థలంలో పేదలు గుడిసెలు వేసుకుంటే వారికి క్రమబద్ధీకరణ చేయరని, పెద్దలకు మాత్రం చేస్తారన్నారు. అలా వారికేమైనా ప్రత్యేక చట్టం ఉందా అని ప్రశ్నించారు.

# స్వర్ణాంధ్ర సాధనకు సహకరించండి

(మొదటిపేజీ తరువాయి)

* 2047పై దృష్టి. మానవాభివృద్ధి, ఉత్తమ పాలనలో గ్లోబల్ లీడర్‌గా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలి.
* రాష్ట్రంలో డీజిల్ బస్సుల స్థానంలో 2029కల్లా 11వేలకుపైగా ఈవీ బస్సులను ప్రవేశపెట్టడంతోపాటు రాష్ట్రంలోని అన్ని బస్‌స్టేషన్లపైనా రూఫ్‌టాప్ సోలార్ పవర్ యూనిట్ల ఏర్పాటుకు ఆలోచిస్తున్నామని సీఎం వివరించారు.
* విశాల తీరప్రాంతం ఉండటం, పోర్టులురైల్వేహైవేలతో అనుసంధానత, 3 పారిశ్రామిక కారిడార్లు, తూర్పుఆగ్నేయాసియాకు గేట్‌వే కావడం, పునరుత్పాదక విద్యుత్, డేటాటెక్నాలజీలో పెట్టుబడులను ఆకర్షించడం ఏపీకి సానుకూలాంశాలు.

**ట్రైసిటీతో అభివృద్ధి పరుగులు**

'మూడు సీపోర్టులు, మూడు విమానాశ్రయాలున్న (నెల్లూరులో త్వరలో రాబోయే కొత్త విమానాశ్రయంతో కలిపి) తిరుపతిచెన్నై నెల్లూరును ట్రైసిటీగా తీర్చిదిద్దితే ఈ ప్రాంతం అభివృద్ధిలో దూసుకెళుతుంది. దీంతోపాటు ఏపీ తీసుకున్న కీలకమైన నదుల అనుసంధానం, పీ4 విధానం ద్వారా పేదరిక నిర్మూలన, 2047 విజన్‌లోని పది ప్రధాన సూత్రాల అమలుకు నీతి ఆయోగ్ ప్రాధాన్యమివ్వాలి' అని పేర్కొన్నారు.

**ముందున్న సవాళ్లు:**

రాష్ట్రం ముందున్న సవాళ్లను అధిగమించేందుకు శ్రమిస్తున్నాం. ముఖ్యంగా రాష్ట్ర విభజనతో తెలుగు రాష్ట్రాల మధ్య తలెత్తిన ఆర్థిక వివాదాలు ఇప్పటికీ పరిష్కారం కాకపోవడం, రాష్ట్ర ఆదాయానికి గ్రోత్ ఇంజిన్‌లాంటి హైదరాబాద్‌ను కోల్పోవడం, ఏపీ పూర్తిగా వ్యవసాయాధారితం కావడం, గత ప్రభుత్వం ఐదేళ్లపాటు మూలధన వ్యయంపై నిర్లక్ష్యం చూపడం, మౌలిక వసతులను కల్పించకపోవడంలాంటి సమస్యలున్నాయి' అని పేర్కొన్నారు.

**ఏపీతో కలిసి పనిచేయండి**

'బ్లూఎకానమీ, గ్రీన్‌హైడ్రోజన్, కృత్రిమ మేధ అభివృద్ధిని గ్రోత్ ఇంజిన్లుగా గుర్తించాం. డేటా సేకరణ, వ్యూహాత్మక భాగస్వామ్యాలు, ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించడం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, వనరుల సమీకరణ తదితర విషయాల్లోనూ నీతి ఆయోగ్ కీలకపాత్ర పోషించాలి. ఇందులో భాగంగా మూడు నెలలకోసారి సమీక్షించాలి. పారిశ్రామిక కారిడార్లు, స్కిల్లింగ్‌హబ్స్, స్మార్ట్ సిటీలు, మౌలిక వసతుల బలోపేతంలో ఏపీ ప్రభుత్వం నీతిఆయోగ్ కలిసి పనిచేయాలి' అని ముఖ్యమంత్రి ప్రతిపాదించారు.

**మా భాగస్వామ్యం కచ్చితంగా ఉంటుంది**

సీఎం ప్రతిపాదనలపై సుమన్ బేరీ సానుకూలంగా స్పందించారు. 'రాష్ట్రానికిది అనుకూల సమయం. అభివృద్ధికి ఆస్కారముంది, ఇందులో నీతి ఆయోగ్ భాగస్వామ్యం కచ్చితంగా ఉంటుంది' అని ఆయన తెలిపారు.

# ముందస్తు జాగ్రత్తల ద్వారా అగ్ని ప్రమాదాలను నివారించవచ్చు

**: సీపీ సుధీర్ బాబు**

ప్రజాస్ఫూర్తి, హైదరాబాద్ : ఇటీవల తరచుగా అగ్ని ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో విపత్తు నిర్వహణ కొరకు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు , నష్ట నివారణ కొరకు తీసుకోవాల్సిన అత్యవసర చర్యల గురించి అవగాహనా కల్పించారు. అందులో భాగంగా కమిషనర్ సుధీర్ బాబు రాచకొండ కార్యాలయంలో రాచకొండ డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసిపిలు మరియు కమిషనరేట్ పరిధిలోని అందరు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విపత్తు నిర్వహణ చర్యల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ పెట్రోలియం సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ విపత్తు నిర్వహణ బృంద ప్రతినిధులు తాము పాటించే విపత్తు నిర్వహణ విధానాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు అనేవి ఆకస్మాత్తుగా సంభవించేవని, సరైన అవగాహన లేకపోవడం వల్ల ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా జరిగే ప్రాణనష్టం , ఆస్తినష్టం అత్యధికంగా ఉంటుందని పేర్కొన్నారు. కర్మాగారాల్లో, పారిశ్రామిక వాడల్లో అకస్మాత్తుగా జరిగే అగ్నిప్రమాదాలను అదుపు చేయడంలో సరైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల , విపత్తు నిర్వహణ బృందాలకు సత్వరమే సమాచారం అందించకపోవడం వల్ల నష్టం మరింతగా పెరుగుతోందని తెలిపారు. పారిశ్రామిక వాడల్లో జరిగే బాయిలర్ పేలుళ్ల వల్ల సమీప కర్మాగారాలకు మంటలు అంటుకోవటంతో ప్రాణనష్టం, ఆస్థినష్టం అధికంగా జరుగుతోందని అన్నారు. పెట్రోలియం కర్మాగారాల్లో జరిగే ప్రమాదాలు , పెట్రోలియం ఉత్పత్తులను ట్యాంకర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు సరఫరా చేసే సమయంలో జరిగే రోడ్ల ప్రమాదాలలో సంభవించే అకస్మాత్తు భారీ అగ్నిప్రమాదాల వల్ల సామాన్య ప్రజల వాహనాలు మంటల్లో చిక్కుకోవడంతో పాటు భారీ స్థాయిలో ట్రాఫిక్ జామ్ వంటి పరిస్థితులు కూడా ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. సంఘటనా స్థలానికి వీలైనంత తక్కువ సమయంలో చేరుకోవడం ద్వారా ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చని కాబట్టి అధికారుల స్పందన వేగంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో అత్యవసర విపత్తు నిర్వహణలో పాల్గొనే సిబ్బంది తగిన జాగ్రత్తలు మరియు శిక్షణ తీసుకోకపోవడం వల్ల వారు కూడా



ప్రమాదంలో పడే అవకాశం ఉందని కాబట్టి వారు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. విపత్తు నిర్వహణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అందరూ అవగాహన పెంచుకోవాలని, అధికారులు తమ సిబ్బందికి ఎప్పటికప్పుడు అంతర్గత శిక్షణ కార్యక్రమాల ద్వారా శిక్షణ ఇవ్వాలని సూచించారు. పెట్రోలింగ్ వాహనాల్లో విపత్తు నిర్వహణ కిట్లను అందుబాటులో ఉంచాలని, విపత్తు నిర్వహణ మరియు అగ్ని మాపక సేవల శాఖ ద్వారా రాచకొండ పరిధిలో నివాస గృహాలు, పరిశ్రమలు, పాఠశాలలు, గోదాములు, షాపింగ్ కాంప్లెక్స్ లు , ఇతర ప్రదేశాల్లో అకస్మాత్తుగా సంభవించే అగ్ని ప్రమాదాలను నివారించడానికి అవగాహన కార్యక్రమాలు రూపొందించాలని అధికారులకు సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి విపత్తు నిర్వహణ ప్రమాణాల ప్రకారం జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎటువంటి అగ్ని ప్రమాదం జరిగినా తక్షణమే 101 టోల్ ఫ్రీ నంబర్ ను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీపీ మల్కాజ్గిరి పద్మజ , డిసిపి యాదాద్రి రాజేష్ చంద్ర , డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ , డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, డిసిపి ఎస్ఓటి 1 రమణారెడ్డి, ఎస్బి డిసిపి నరసింహారెడ్డి, డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాస్, డిసిపి అడ్మిన్ ఇందిర, అదనపు డీసీపీ అడ్మిన్ శివకుమార్, ఏసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్, ఏసిపి సి.సి.ఆర్.బి రమేష్ , ఇతర అధికారులు పాల్గొన్నారు.

## త్వరలోనే కుల గణనకు చట్టబద్ధత

(మొదటిపేజీ తరువాయి)

ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. వివిధ అంశాలపై వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

కేసీ వేణుగోపాల్‌తో చర్చల అనంతరం ఆయనతో కలిసి పార్లమెంటు భవనం నుంచి బయటికి వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, మల్లు భట్టివిక్రమార్క, మహేశ్‌కుమార్‌గౌడ్, పార్టీ ఎంపీలు

సీఎం పీఠాన్ని బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేసే అర్హత భాజపాకు లేదు

"ముఖ్యమంత్రి స్థానాన్ని ఓబీసీలకు అప్పగించాలని డిమాండ్ చేసే హక్కు, అర్హత భాజపా నాయకులకు లేదు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆ పార్టీకి బీసీలు అధ్యక్షులుగా ఉంటే వారిని తీసేసి అగ్రవర్ణాల వారిని నియమించారు. బీసీలైన బండి సంజయ్ అధ్యక్ష స్థానాన్ని, దత్తాత్రేయ లోక్‌సభ స్థానాన్ని లాగేసుకున్నది కిషన్‌రెడ్డే. పార్టీ శాసనసభా పక్షనాయకుడిగా మహేశ్వర్‌రెడ్డిని నియమించింది కూడా ఆయనే. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఓబీసీ కాదు. నాడు ముఖ్యమంత్రి పదవిని అడ్డం పెట్టుకొని లీగల్‌గా కన్వర్ట్ అయిన ఓబీసీ. 2001 వరకు అగ్రవర్ణాల్లో ఉన్న ఆయన కులాన్ని ముఖ్యమంత్రి అయిన తర్వాత బీసీల్లో కలుపుకొన్నారు.

## మహా కుంభమేళా @ 40 కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

వసంత పంచమి వేళ 2.57 కోట్లమంది అమృత స్నానాలు చేసినట్లు వివరించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా పలువురు రాజకీయ, సినీరంగ ప్రముఖులు ఇప్పటికే కుంభమేళాను సందర్శించి పూజాదికాలు చేశారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మూ ఫిబ్రవరి 10వ తేదీన (సోమవారం) త్రివేణీసంగమానికి విచ్చేయనున్నట్లు రాష్ట్ర సర్కారు వెల్లడించింది.

## వచ్చే వారమే ట్రంప్‌తో మోదీ భేటీ

దిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా పర్యటన షెడ్యూలు ఖరారైంది. ఈ నెల 12 నుంచి రెండు రోజులపాటు ఆ దేశంలో ఆయన పర్యటించనున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమై.. ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై చర్చించనున్నారు. అంతకంటే ముందు ఈ నెల 1012 తేదీల్లో మోదీ ఫ్రాన్స్‌లో పర్యటిస్తారు. విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ శుక్రవారం విలేకర్ల సమావేశంలో ఈ మేరకు వివరాలు వెల్లడించారు. ఫ్రాన్స్ పర్యటనలో మోదీ.. ఆ దేశాధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో కలిసి కృత్రిమ మేధ (ఏఐ) కార్యాచరణ సదస్సుకు అధ్యక్షత వహిస్తారు. భారత్‌ఫ్రాన్స్ సీఈవోల వేదికను ఉద్దేశించి ప్రసంగిస్తారు. మార్సెలెలో భారత కాన్సులేట్ జనరల్‌ను ప్రారంభిస్తారు. కెడారచీలోని ఇంటర్నేషనల్ థర్మో న్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్‌ను కూడా మోదీ సందర్శిస్తారు. 12వ తేదీనే ఆయన అమెరికా చేరుకుంటారు. ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టాక ఆ దేశంలో మోదీ పర్యటించనుండటం ఇదే తొలిసారి.

## మహారాష్ట్ర ఎన్నికల్లో భారీ అక్రమాలు

(మొదటిపేజీ తరువాయి)

కోట్ల మంది వయోజనులు ఉండగా 9.7 కోట్ల మంది ఓటర్లు ఎలా ఉన్నారని.. ఇదెలా సాధ్యమైందో చెప్పాలని అన్నారు. మహారాష్ట్ర ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం ఇవ్వాలని లేకుంటే తాము కోర్టుకు వెళ్తామని రాహుల్ గాంధీ హెచ్చరించారు. "లోక్‌సభ ఎన్నికల తర్వాత ఎక్కువ మంది ఓటర్లు ఎలా చేరారు? ఈ 39 లక్షల మంది ఎవరు? పేరు, చిరునామా, ఫొటోతో కూడిన ఓటర్ల జాబితా ఇవ్వాలని కోరుతున్నాం. కొత్తగా చేరిన ఓటర్లు ఎవరో తెలుసుకోవాలని ఉంది." అని విలేకరుల సమావేశంలో రాహుల్ పేర్కొన్నారు. ఈ ఆరోపణలను సీఎం దేవేంద్ర ఫడణవీస్ తోసిపుచ్చారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయమని తెలిసే ఈ వాదన తెరపైకి తెచ్చారని విమర్శించారు. రాహుల్ ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం స్పందించింది. రాజకీయ పార్టీలు లేవనెత్తిన ప్రశ్నలను, సూచనలను తాము గౌరవిస్తామని.. ఈ విషయంలో పూర్తి వాస్తవాలతో లిఖితపూర్వకంగా స్పందిస్తామని పేర్కొంది.

## బంగ్లాదేశ్‌లో ఆగని విధ్వంసం, గృహ దహనాలు

(మొదటిపేజీ తరువాయి)

ఇంటిని తగలబెట్టారు. పలుచోట్ల ఇళ్లు దోచుకొని, ఆ తర్వాత నిప్పు పెడుతున్నారు.

**దాడులు ఆపండి: బంగ్లా సర్కారు**

విధ్వంసం ఆపాలని, చట్టాన్ని గౌరవించి దేశంలో శాంతిని పునరుద్ధరించాలని మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వం శుక్రవారం ఆందోళనకారులను కోరింది. "జరుగుతున్న దాడులను తీవ్రమైన ఆందోళనతో గమనిస్తున్నాం. ఇటువంటి చర్యలను గట్టిగా ప్రతిఘటిస్తాం. అవామీలీగ్ నేతల ఆస్తులపై దాడులు ఆపండి. రెచ్చగొట్టే చర్యలతో దేశాన్ని అస్థిరపరిచే ప్రయత్నాలపై చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటాం" అని యూనస్ సర్కారు ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుత సవాళ్లను ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కొనపోతే దేశ సుస్థిరత ప్రమాదంలో పడి, నిరంకుశ శక్తులు మళ్లీ పుంజుకొంటాయని హేక్ హసీనా రాజకీయ ప్రత్యర్థి అయిన మాజీ ప్రధాని ఖలేదా జియా సారథ్యంలోని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ ఓ ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేసింది.

**బంగ్లాదేశీలను వెనక్కు పంపండి**

జమ్మూ: అక్రమ వలసదారులను వెనక్కు పంపుతున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాదిరిగా భారత్ కూడా అక్రమంగా ఇక్కడ ఉంటున్న బంగ్లాదేశీలను, రోహింగ్యాలను వెనక్కుపంపాలని శివసేన (యూబీటీ) డిమాండ్ చేసింది. ఈ మేరకు జమ్మూలో శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో ప్లకార్డులు చేతబట్టి, నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు.

# బంగ్లాదేశ్‌లో ఆగని విధ్వంసం, గృహ దహనాలు

ఢాకా: బంగ్లాదేశ్‌లో మాజీ ప్రధాని షేక్ హసీనా సారథ్యంలోని అవామీలీగ్ పార్టీ నేతల ఆస్తులపై ఆందోళనకారుల దాడులు, గృహ దహనాలు దేశవ్యాప్తంగా కొనసాగుతున్నాయి. దాదాపు 24 జిల్లాల్లో 'బంగబంధు' ముజిబుర్ రెహమాన్ కుడ్యచిత్రాలను తొలగించారు. భారత్‌లో ఆశ్రయం పొందిన షేక్ హసీనా బుధవారం రాత్రి పార్టీ నేతలను ఉద్దేశించి సామాజిక మాధ్యమాల ద్వారా చేసిన ప్రసంగంతో మొదలైన విధ్వంసం మూడో రోజుకూ చల్లారలేదు. శుక్రవారం తెల్లవారుజామున ఢాకాలోని బనానీ ప్రాంతంలో గల అవామీలీగ్ అధ్యక్ష మండలి సభ్యుడు షేక్ సలీం ఇంటిని తగలబెట్టారు. పలుచోట్ల ఇళ్లు దోచుకొని, ఆ తర్వాత నిప్పు పెడుతున్నారు.

**దాడులు ఆపండి: బంగ్లా సర్కారు**

విధ్వంసం ఆపాలని, చట్టాన్ని గౌరవించి దేశంలో శాంతిని పునరుద్ధరించాలని మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వం శుక్రవారం ఆందోళనకారులను కోరింది. "జరుగుతున్న దాడులను తీవ్రమైన ఆందోళనతో గమనిస్తున్నాం. ఇటువంటి చర్యలను గట్టిగా ప్రతిఘటిస్తాం. అవామీలీగ్ నేతల ఆస్తులపై దాడులు ఆపండి. రెచ్చగొట్టే



చర్యలతో దేశాన్ని అస్థిరపరిచే ప్రయత్నాలపై చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటాం" అని యూనస్ సర్కారు ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుత సవాళ్లను ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కొనపోతే దేశ సుస్థిరత ప్రమాదంలో పడి, నిరంకుశ శక్తులు మళ్లీ పుంజుకొంటాయని హేక్ హసీనా రాజకీయ ప్రత్యర్థి అయిన మాజీ ప్రధాని ఖలేదా జియా సారథ్యంలోని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ ఓ ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేసింది.

**బంగ్లాదేశీలను వెనక్కు పంపండి**

జమ్మూ: అక్రమ వలసదారులను వెనక్కు పంపుతున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాదిరిగా భారత్ కూడా అక్రమంగా ఇక్కడ ఉంటున్న బంగ్లాదేశీలను, రోహింగ్యాలను వెనక్కుపంపాలని శివసేన (యూబీటీ) డిమాండ్ చేసింది. ఈ మేరకు జమ్మూలో శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో ప్లకార్డులు చేతబట్టి, నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు.

## బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : బీఆర్ఎస్ పార్టీ శాసనసభ విప్‌గా నియమితులైన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని నర్సింగి జయభేరి టెంపుల్ ట్రీ కాలనీలోని తన నివాసంలో ఆయన తో పాటు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు కి ధన్యవాదాలు తెలిపారు. తన నియామకాన్ని పార్టీపై ఉన్న విశ్వాసానికి, ప్రజల సేవకు అంకితం చేస్తానన్నారు. తన కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, పార్టీ నాయకత్వం, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆయన తెలిపారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

*** మోగుదాల రమేష్ గౌడ్**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: సర్పంచ్, ఎంపీటీసీ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని పీపల్ పహడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలుగా మొగుదాల రమేష్, బండమీద మల్లేష్ లు అన్నారు. చౌటుప్పల్ మండల పీపల్ పహడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలుగా మొగుదాల రమేష్, మాజీ కౌన్సిలర్ బండమీద మల్లేష్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ముప్పిడి కృష్ణ చైతన్యలు నియమితులయ్యారు. పీపుల్ పాల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి నాయకులు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి సంబంధించి, వివిధ అంశాలపై కాంగ్రెస్ పార్టీ నాయకులతో చర్చించామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గ్రామాల్లో గెలిపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. గ్రామంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారం చూపే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని కార్యకర్తలకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అరుణ్ మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు.

## పన్ను వసూళ్లపై సమీక్షించిన అడిషనల్ కలెక్టర్



ప్రజా స్ఫూర్తి ,భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో వసూలు చేస్తున్న పన్నులపై మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి, అడిషనల్ కలెక్టర్ విద్యాచందన సమీక్ష నిర్వహించారు. శుక్రవారం కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్, మేనేజర్, రెవెన్యూ ఆఫీసర్, డీఈలతో కలిసి సమీక్షించిన ఆమె వార్డుల వారీగా పన్నుల వసూళ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంటి పన్నులు, పంపు బిల్లుల పన్నుల వసూళ్ల గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అన్ని వార్డుల్లో జరుగుతున్న మంచినీటి సరఫరా గురించి ఆరాతీశారు. వార్డుల్లో నెలకొన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ పన్ను వసూళ్లపై దృష్టి సారించాలని, ఆర్థిక సంవత్సరం ముగింపు నాటికి నూరుశాతం లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్లు, ఏఈ, బిల్ కలెక్టర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశ్రమ గురుకుల వసతి గృహాలలో మెరుగైన సౌకర్యాలు అందించాలి

*** జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.**





ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: ఆశ్రమ గురుకుల పాఠశాలలు , వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే సౌకర్యాలు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పాల్వంచ ఆశ్రమ గురుకుల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డైనింగ్ హాల్, తరగతి గదులు, పరిసరాలు, మరుగుదొడ్లు, వంటగది పరిశీలించారు. పరిశీలనలో భాగంగా కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారికి అందుతున్న ఆహారం మెనూ ప్రకారం అందిస్తున్నారా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ డార్మెటరీ డోర్లు , కిటికీలు, త్రాగునీటి సమస్యలు, ఎలక్ట్రికల్ సమస్యలు పరిష్కరించడానికి తగిన ప్రణాళికల అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. డార్మెటరీ హాల్లో దోమలు రాకుండా జాలి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రహరీ గోడ పై కంచ ఏర్పాటు చేయాలని దానికి అవసరమైన నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, నాణ్యత లేని పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో వినియోగించకూడదని ఆదేశించారు. పాఠశాలలు మరియు వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించాలని అన్నారు. నాణ్యమైన విద్య, మెనూ సక్రమంగా అందించాలని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం అందరి బాధ్యత అని, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించడం ద్వారా విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అవరోదించగలుగుతారని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ పర్సనల్ లో కలెక్టర్ వెంట డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, పాఠశాల హెడ్మాస్టర్ బద్రు , సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఇంప్లిమెంట్ చేసిన రాష్ట్రంగా తెలంగాణ

*** ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి**



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును భారత దేశంలో మొట్టమొదటిసారి ఇంప్లిమెంట్ చేసిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం అని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. శుక్రవారం వివేకానంద నగర్ కాలనీ కూకట్ పల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వర్గీకరణ ఆమోదం తెలిపినందుకు ధన్యవాదాలు తెలుపుతూ మాదిగ యూత్ జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు చిరుమర్తి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగ జేఏసీ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ వర్గీకరణ చేయమని మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ కావాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అడగకుండా ఓయూకు వీసి, ఎమ్మార్పీఎస్ కార్యకర్తల కోసం 50 లక్షల రూపాయలు మందకృష్ణ మాదిగ అడిగాడన్నారు. మందకృష్ణ మాదిగ కు దామోదర రాజనర్సింహ రూ.30 లక్షలు ఇచ్చాడని రూ.20 లక్షలు ఇవ్వనందుకే దామోదర రాజనర్సింహ ని మంత్రివర్గం నుంచి బర్తరపు చేయాలని డిమాండ్ చేశారు. కమిషన్ గాని పత్రిక ప్రకటనగానే సీఎంను గాని 11,12% శాతం అని చెప్పకుండా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నాక ఇప్పుడు బిజెపి బిజెపి కోసం 11% అడుగుతున్నాడని 11% ఉద్యమం కేవలం పత్రిక ప్రకటనలకు మాత్రమే అంకితం అని ఆ తర్వాత బిజెపి పార్టీ బలోపేతం కోసం రాజ్యసభ పదవి కోసం మాత్రమే పని చేస్తాడన్నారు. మాదిగల కోసం పనిచేయడం కృష్ణ మాదిగకు అలవాటు లేదని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వస్తేనే విజయోత్సవ ర్యాలీ చేసుకున్న ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ అమలు పరుస్తూ అసెంబ్లీలో ప్రకటన చేసిన గాని ఎందుకు సంబరాలు చేసుకోవడం లేదో అర్థం కాని పరిస్థితి అని అన్నారు. ఈ సందర్భంగా చిరుమర్తి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో విద్యార్థి జేఏసీ చైర్మన్గా ఉన్న డాక్టర్ పిడమర్తి రవి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని విజయతీరాలకు ఇచ్చేచ్చారని అదే ఉద్యమస్ఫూర్తితో రాష్ట్రంలో మూడు దశాబ్దాలకు పైన ఉద్యమిస్తున్న మాదిగలకు పది సంవత్సరాలుగా మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కావాలి , జిల్లాల వారిగా వర్గీకరణ చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనే నినాదంతో ముందుకు నడుస్తూ అభివృద్ధికరణ తెలంగాణ ప్రభుత్వం ఆమోదించడంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి పిడమర్తి రవి అని అన్నారు. విమర్శ రవన్న కి మాదిగల తరపున ఉద్యమాభి వందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బొరెల్లి సురేష్, రింగు రాంబాబు జోగు గణేష్ మీసాల మహేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## గుండ్లబావిలో కాంగ్రెస్ నాయకులతో నూతన ఇన్చార్జిల సమావేశం



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండలం గుండ్లబావి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలుగా నూతనగా నియమితులైన బొబ్బిళ్ళ మురళి గౌడ్, దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలను గ్రామ కాంగ్రెస్ నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి నాయకులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. గ్రామాల్లో అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా శక్తివంచన లేకుండా పనిచేయాలన్నారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గంగాపురం వెంకటేష్ గౌడ్, మల్లారెడ్డి, అంజిరెడ్డి, దామోదర్ రెడ్డి, అన్నపురెడ్డి యాదయ్య, సురేష్, వెంకటేశం శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బొమ్మ అమరేందర్ జన్మదిన వేడుకలు



ప్రజాస్ఫూర్తి, కాప్రా : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. దొమ్మటి కిరణ్ కుమార్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ ను ఆయన చేత కట్ చేయించారు. అనంతరం పలువురు శాలువాతో సత్కారించి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొమ్మ అమరేందర్ మాట్లాడుతూ తనకు ప్రేమతో జన్మదిన వేడుక నిర్వహించిన జర్నలిస్ట్ కిరణ్ ను అభినందించారు. జర్నలిస్టులంతా నా కుటుంబం, మీ సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంగి కృష్ణ, ఒంటెద్దు నర్సింహ, డి.శ్రీనివాస్ రావు ,నర్రా . శ్రీనివాస్ రెడ్డి,కుమారస్వామి, నరేష్,కృష్ణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పడమటి మల్లా రెడ్డి,ప్రవీణ్ చారీ,క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మాత రమబాయ్ అంబేద్కర్ చేసిన సేవలు మరవలేనివి

*** అల్ ఇండియా డిఫెన్స్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి నరేందర్**




కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : మాత రమబాయ్ అంబేద్కర్ చేసిన సేవలు మరవలేనివని అల్ ఇండియా డిఫెన్స్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి నరేందర్ అన్నారు. బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సతీమణి రమభాయ్అంబేద్కర్ 127వ జయంతి సందర్భంగా శుక్రవారం మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్క నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రమబాయ్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను చిన్నపుడే వివాహం చేసుకుందన్నారు. అంబేద్కర్ ఈరోజు ఈ స్థాయిలో ఉన్నడానికి కారణం రమబాయ్ అని వారు పేర్కొన్నారు. బాబాసాహెబ్ విదేశాలలో చదువుతున్న సమయంలో రమబాయ్ ఎన్నో కష్టాలతో కుటుంబ భారాన్ని మోసింది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత నాయకులు కర్క పెంటయ్య,అంబేద్కర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కర్కడాకయ్య, కర్క శివశంకర్, హెచ్.ఏ.ల్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు భాస్కర్, అంబేద్కర్ యువజన సంగం రాష్ట్ర కార్యదర్శి నవీన్,అప్పలరాజు,కర్కనర్సయ్య, కర్కనిఖిల్,పెరుమాండ్ల గోపాల్,వెంక్కన్న,గురజాల రాజు,బాషా,అజయ్, మధు,కర్క సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సద్గురు సేవలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక



కాప్రా, (ప్రజాస్ఫూర్తి) : చర్లపల్లి డివిజన్ శ్రీ సద్గురు సేవలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా ధీరావత్ హన్మంతు నాయక్, సెక్రటరీగా చెర్లపల్లి డివిజన్ మారుతి కాలని అధ్యక్షులు ధీరావత్ శ్రీనివాస్ నాయక్, కోశాధికారి ధీరావత్ రెడ్డి నాయక్, ముఖ్య సలహాదారులు ఎబిబిఎస్ఎస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు ధీరావత్ శ్రీనివాస్ నాయక్, ఉపాధ్యక్షులుగా ఎం.కిషన్ నాయక్, డి. సతీష్,నాయక్,డి. లింగం నాయక్, జాయింట్ సెక్రటరీ బి. శ్రీను నాయక్,జి. రవి నాయక్, ఈ. హరి నాయక్, ఆర్గనైగింగ్ సెక్రటరీ డి. జగన్ నాయక్,బి. రెడ్డి నాయక్, శేఖర్ నాయక్, సలహాదారులు డి. నర్సింహా నాయక్,శంకర్ నాయక్,జంలా నాయక్, లక్ష్మణ్ నాయక్,దంజి నాయక్,శివుడు నాయక్,చంద నాయక్,దశరథ్ నాయక్,రమేష్ టీచర్,హచ్య నాయక్,మాన్సింగ్ నాయక్,కిషన్ నాయక్,చందన్ నాయక్, కమిటీ సభ్యులుగా లావుడియా సురేష్,రవి,జేవి,హీరాలాల్,పాండు,రాందాస్,హీర్య,భాస్కర్,గణేష్,మంజ్యా, బాలు,జయందర్,సైదా, లక్ష్మణ్,రవి,నర్సింహా నాయకులు ఎన్నుకున్నారు

## ఈ నెల 9న రాందేవ్ రావు ఆసుపత్రి లో ఉచిత వైద్య శిబిరం

కూకట్పల్లి, (ప్రజాస్పూర్తి ) : మెడ, నడుము, వెన్నుముక నొప్పితో బాధపడుతున్న వారికి ఆదివారం ఉదయం కూకట్పల్లి లోని రాందేవ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు రాందేవ్ ఆసుపత్రి సీఈవో డాక్టర్ ఎన్ యోబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాందేవ్ రావు ఆస్పత్రి ఆధ్వర్యంలో కూకట్ పల్లి , పరిసర ప్రాంతాల ప్రజలకు ఉదయం 9 గంటల నుండి రెండు గంటల వరకు జంట నగరాలలో నడుము, వెన్నుముక సమస్యలతో భాధపడుతున్న వారికి నిపుణులైన ప్రముఖులు డాక్టర్ హిమాన్షు ఆర్ ప్రసాద్ చే రాందేవరావు హాస్పిటల్ నందు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ క్యాంపు నందు డాక్టర్ ను సంప్రదించి ఎక్రే , బిఎండి, న్యూరోపతి టెస్ట్, సి బి పి, ఈ ఎస్ ఆర్, సి ఆర్ పి, ఎస్ ఆర్. యూరిక్, ఆసిడ్, ఎస్ ఆర్ ఆర్ ఐ టి బి 12 డి, ఆర్ ఏ ఫ్యాక్టర్ డాక్టర్ సలహా మేరకు ఉచితంగా చికిత్స చేయబడుతుందని తెలిపారు. డాక్టర్ సలహా మేరకు సిటీ స్కాన్ 2000, ఎమ్మార్పీ స్కాన్ 2000 కు చేయబడుతుందన్నారు. ఈ సదవకాశాన్ని వెన్నుముక సమస్యలతో బాధపడుతున్న వారందరూ వినియోగించుకోవాల్సింది గా కోరారు. ఉచిత శిబిరం నందు అనుభవజ్ఞులైన ఫిజియోథెరఫీ డాక్టర్ పవన్ తో ఫిజియోథెరపీ చికిత్స చేయబడుతుందని తెలిపారు.

## సబ్సేబడాబి ప్రచారాన్ని ప్రారంభించిన న్యూరోబియాన్




హైదరాబాద్, ప్రజాస్పూర్తి : భారతీయపెద్దవారిలో దాదాపు సగంమంది జలదరింపు, తిమ్మిరి, బలహీనత వంటి విటమిన్‌బి లోపం లక్షణాలతో బాధపడుతున్నారు. ఇది నరా లోపం ఆరోగ్య పరిస్తితి వల్ల సంభవించవచ్చు. ఈ పరిస్థితిని పెరిఫెరల్ న్యూరోపతి అని పిలుస్తారు. ముఖ్యంగా ఈ చిన్నచిన్న లక్షణాలు తరచుగా గుర్తించబడవు. ఫలితంగా లక్షలాది మంది నరాల దెబ్బతినే అకాశం ఉంది. చికిత్స చేయకుండా వదిలేస్తే, విటమిన్‌బిలోపం తీవ్రమైన పరిణామాలకుదారి తీస్తుందనీ పేర్కొంది రోజువారీ జీవితంలో ఇబ్బంది. శారీరక సామర్థ్యాలలో లోపం నిద్రనాణ్యతను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. చివరికి నరాల దెబ్బతినడం కదలికబలహీనపడటానికి దారితీస్తుంది.నరాల ఆరోగ్యానికి సంబంధించిన ప్రాముఖ్యత పై ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో భారతదేశంలో నంబర్ 1 నెర్వ్కేర్బ్రాండ్ అయిన న్యూరోబియాన్, 'సబ్సేబడాబి'. అనే కొత్త ప్రచారాన్ని ప్రారంభించింది.

## కుల గణన , ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ పై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

* **కూకట్ పల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సలీం**



కూకట్ పల్లి, (ప్రజాస్పూర్తి) : కుల గణన , ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ పై కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని కూకట్ పల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సలీం అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు, శుక్రవారం లోకసభ ప్రతిపక్ష నాయకులు ఎంపీ రాహుల్ గాంధీ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,మంత్రులు దామోదర రాజనర్సింహా, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రెటరీ కిట్టు,మేడ్చల్ జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ బాలరాజు , కె పి హెచ్ బి డివిజన్ అధ్యక్షులు డి.రంగస్వామి,ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు బి.చందు,కూకట్పల్లి నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ జె.రాజు,కూకట్పల్లి నియోజకవర్గం మహిళా జనరల్ సెక్రెటరీ సాయి ప్రణతి, యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటాయి

* **మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికాగుప్తా**



మేడ్చల్ ప్రతినిధి, (ప్రజాస్పూర్తి ) : మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటాయని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికాగుప్తా అన్నారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రొమ్ము, గర్భశయ ముఖద్వారా క్యాన్సర్ పై నిర్వహించిన హెల్త్ క్యాంపుకు అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, విజయేందర్ రెడ్డి లు హజరయ్యారు.ఈ సందర్భంగా రాధికా గుప్తా మాట్లాడుతూ మెడికల్ డిపార్ట్ మెంట్ వారు మెడికల్ క్యాంపు ఉచితంగా వైద్య చికిత్సలు, పరీక్షలు అందించడం ఎంతో హార్షనీయమని అన్నారు. కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది అందరు ఈ క్యాంపును సద్వినియోగం చేసుకొని అవసరమైన పరిక్షలు అన్ని చేయించుకోవాలని సూచించారు. మహిళ ఉద్యోగులు ఇంటి పనులు, కార్యాలయ విధులలో నిమగ్నమై తమ ఆరోగ్యం పట్ల కొంత నిర్లక్ష్యం వహిస్తారని, ముఖ్యంగా వారి కోసం ఈ మెడికల్ క్యాంపు ఎంతో ఉపయోగకరమన్నారు. మహిళ ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టితో రొమ్ము, గర్భశయ ముఖ ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఎంతో ఖరీదుతో కూడుకున్నవైనప్పటికి వైద్య శాఖ వారు మహిళ ఉద్యోగులకు ఈ పరీక్షలు ఉచితంగా నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ క్యాంపును కలెక్టరేట్ సిబ్బంది అందరు వినియోగించుకొని తమ ఆరోగ్యం పట్ల శ్రద్ద వహించాలని సూచించారు. మెడికల్ క్యాంపులో అధిక సంఖ్యలో సిబ్బంది అధికారులు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్లు రక్త పరీక్షలు, బిపి పరీక్షలు చేయించుకున్నారు.అనంతరం జిల్లా వైద్య శాఖాధికారి రఘునాథస్వామి మాట్లాడుతూ ఈ ఉచిత మెడికల్ క్యాంపులో జనరల్ ఫిజిషియన్, గైనకాలజీ, డెర్మాటలజీ, డెంటల్,రేడియాలజీ విభాగాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రాన్యుల్స్ ఇండియా లిమిటెడ్, స్వతవ క్యాన్సర్ కేర్ వారి భాగస్వామ్యంతో ఈ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ వైద్య శిబిరంలో 224 మంది ఉద్యోగులు పాల్గొనగా, 448 రక్త నమునాలు తీసుకున్నామన్నారు. 61 మందికి సర్వైకల్, 124 మందికి ఓరల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ మెడికల్ క్యాంపులో డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, డాక్టర్లు, మెడికల్ సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముద్దుబిడ్డ కామ్రేడ్ కాసాని ఐలయ్య స్ఫూర్తితో ఉద్యమాలను ఉధృతం చేస్తాం

* **సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ జె రమేష్.**



ప్రజా స్పూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మంచి కంటి భవనందు అమరజీవి కామ్రేడ్ కాసాని ఐలయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సిఐటియు జిల్లా కమిటీ, సింగరేణి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో విడివిడిగా పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏజీ రమేష్, అన్నవరపు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలకు ఆదర్శంగా నిలిచి ప్రజా సమస్యల పట్ల నికరంగా పోరాటం చేసిన అమలు జీవి కామ్రేడ్ కాసాని ఐలయ్య జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం అని వారు అన్నారు ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పరితపించే నేత కామ్రేడ్ కాసాని అని కొత్తగూడెం నియోజకవర్గంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాసాని నిర్వహించిన ప్రజా పోరాటాలు ఆయన చేసిన త్యాగాలు చరిత్రలో నిలిచిపోతాయని అని వారన్నారు ఎర్రజెండా నడిచిన బాటలో చివరి వరకు కొనసాగి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం నిర్వహించిన కామ్రేడ్ కాసాని తాను మరణించినా కూడా తన దేహాన్ని మెడికల్ కళాశాలకు అప్పగించి తను చనిపోయిన కూడా తన దేహం ప్రజల ప్రయోజనం కోసమే ఉపయోగపడాలని కోరిన మహోన్నతమా వ్యక్తిత్వం కామ్రేడ్ కాసాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి జిల్లా నాయకులు పద్మ నబి సత్య భూక్య రమేష్, విజయగిరి శ్రీనివాస్, రాజారావు, వై, వేంకటేశ్వర రావు ,కృష్ణ దుర్గమ్మ పాల్గొన్నారు.

## అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తా

* **ఎమ్మెల్యే కూనంనేని.**



ప్రజా స్పూర్తి,భద్రాద్రి కొత్తగూడెం:సిఐటీయూ , కార్మిక సంఘాల పోరాటాల ఫలితంగా ప్రతి నెల 12,500 రూపాయలు ఫిక్స్డ్ వేతనం ఇస్తున్నారని, అయిన కూడా రోజంతా కష్ట పడి పనిచేస్తూ, గ్రామాలన్నీ శుభ్రత గా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ , గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతున్న కార్మికులకు చాలి చాలని వేతనాలు సరిపోక జీవితాలను వెళ్లదీస్తున్న వారికి అధికారులు అండగా ఉండకుండా గత నెల నుండి పాలకవర్గం లేదు అనే తప్పుడు నిర్ణయాలతో జీతాలు తగ్గిస్తూ 9500 ఇస్తామని చెప్పడం వల్ల అన్యాయానికి గురవుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కి ప్రతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ గ్రామపంచాయతీ కార్మికులు ఉమ్మడిగా కలిసి ఎమ్మెల్యే తో మాట్లాడుతూ ఇలా అధికారులు తీసుకున్న నిర్ణయం సరైంది కాదని, తప్పుడు నిర్ణయాలతో మా బతుకులు ఆగం అవుతాయని, లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలో ఉన్న ఆరు పంచాయితీ ల కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె సమస్య పరిష్కారం అయ్యేవరకు కొనసాగించే అవకాశం ఉందని అన్నారు. ఎమ్మెల్యే హామీ గ్రామపంచాయతీ కార్మికులు ఇచ్చిన వినతి పత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు మాట్లాడుతూ తక్షణమే కలెక్టర్ తో జిల్లా గ్రామపంచాయతీ అధికారితో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

* **మా జీతాలు మాకు ఇచ్చేవరకు పోరాటం కొనసాగుతుంది**

సిఐటియు జిల్లా నాయకులు సహాయ కార్యదర్శి డి వీరన్న, జిల్లా నాయకులు భూక్యా రమేష్ పిలుపు గ్రామ పంచాయితీ కార్మికుల శిబిరాన్ని సందర్శించి , సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది. మద్దతు తెలిపిన వారిలో సీఐటీయూ డి వీరన్న,భూక్యా రమేష్ ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమ్మె కు మద్దతు సంపూర్ణంగా ఉంటుందని, దశల వారీగా ఉద్యమాలు చేస్తున్నామని తెలిపారు. స్థానిక శాసన సభ్యులు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేద్దాం అన్ని అన్నారు. అధికారులు తీసుకున్న నిర్ణయం సరైంది కాదని అన్నారు. చాలి చాలని వేతనాలు అమలు చేస్త ప్రతిఘటన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



కుత్బుల్లాపూర్, (ప్రజాస్పూర్తి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట జర్నలిస్టు కాలనీలో శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. వేద పండితులు నవీన్ శర్మ బృందం అత్యంత భక్తి శ్రద్ధలతో లక్ష్మీ గణపతి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట చేశారు. జర్నలిస్టు కాలనీ అసోసియేషన్ సభ్యులు. స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని లక్ష్మీ గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహ ప్రతిష్టాపన పురస్కరించుకొని స్థానికులు పెద్ద సంఖ్యలో గణపతిని దర్శించుకుని మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో భారీ సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేంద్ర చారి, గోవిందరావు, సత్యనారాయణ, మల్లికార్జున్, పితాని శ్రీనివాసరావు, జగదీశ్వర్ గుప్తా, దేవేందర్ గుప్తా, రాము, జీతయ, తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




ప్రజా స్పూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా శుక్రవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్లు రంగ ప్రసాద్, ధారా ప్రసాద్ , సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ పెద్దమ్మ పోచమ్మ తల్లి ఆలయ 20 వ వార్షిక మహోత్సవం వేడుకలు



కుత్బుల్లాపూర్, (ప్రజాస్పూర్తి ) : కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్నగర్ డివిజన్ పరిధిలోని ఎస్.ఆర్. నాయక్ నగర్ లో శ్రీ పెద్దమ్మ పోచమ్మ తల్లి ఆలయ 20 వ వార్షిక మహోత్సవం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.పి. వివేకానంద్ మాట్లాడుతూ అమ్మవారి కృపతో ఎస్.ఆర్.నాయక్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతిసమృద్ధిగా జీవించేలా ఆశీర్వదించాలన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, కొంపల్లి మాజీ చైర్మన్ సన్నా శ్రీశైలం యాదవ్, కొంపల్లి మున్సిపల్ బి.ఆర్.ఎస్.పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్రా అశోక్, పుప్పాల భాస్కర్, నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, పీ.వి. భాస్కర్ రెడ్డి, హరిబాబు యాదవ్, పూర్ణ చందర్ గుప్త , జగతయ్య, అనిల్, రామకృష్ణ, దుర్గారావు, మహేందర్ రెడ్డి, వల్లూరి ప్రసాద్, రాజేష్, ఆలయ కమిటి సభ్యులు. బొబ్బా రంగారావు, బొబ్బ ప్రసాద్, రాజగోపాల్ రెడ్డి, ఆలూరి వెంకట శేషయ్య , భక్తులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు.

## ఘనంగా దుర్గమ్మ మహాకాళి కళ్యాణోత్సవం



కుత్బుల్లాపూర్, (ప్రజాస్పూర్తి ) : కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులోని దుర్గమ్మ ఆలయంలో ఘనంగా దుర్గమ్మ మహాకాళి కళ్యాణోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ కొంపల్లి ప్రజల శాంతి, సమృద్ధి, ఆరోగ్యాన్ని ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం భక్తులతో మాట్లాడిన ఆయన, "ఇటువంటి భక్తి కార్యక్రమాలు ప్రజల మనోభావాలకు శక్తి నిచ్చేలా ఉంటాయని, సమాజంలో సానుకూల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేలా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్, మాజి కౌన్సిలర్ జంధా మంజుల కుమార్ గౌడ్, కృష్ణా గౌడ్, లక్ష్మణ్ , స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఏపీ సీఎంతో నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ భేటీ

**ఏపీ బ్యూరో:** ఏపీ సీఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌తో నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బేరి నేతృత్వంలోని బృందం భేటీ అయింది. సచివాలయంలో ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, 2047 విజన్ డాక్యుమెంట్‌పై చర్చించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపైనా ఈ భేటీలో చర్చ జరిగినట్లు తెలిసింది.

# ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం

- మంత్రుల ర్యాంకులు వారిని తక్కువ చేసేందుకు కాదు
- టీమ్ వర్క్ చేసినపుడే ఉత్తమ ఫలితాలు సాధ్యం
- ట్విటర్ (ఎక్స్) లో పోస్టు చేసిన సీఎం చంద్రబాబునాయుడు



**ఏపీ బ్యూరో:** ప్రజలు ఆశలు, ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు తొలిరోజు నుంచే ప్రయత్నిస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. టీమ్ వర్క్‌గా పనిచేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధ్యమనే విషయాన్ని తాను విశ్వసిస్తానన్నారు. మంత్రులకు ర్యాంకుల కేటాయింపు ఎవరినీ తక్కువ చేయడానికి కాదని పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. సవాళ్లను సమర్థంగా ఎదుర్కొని సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తాం. 'పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్, అన్న క్యాంటీన్లు వంటి పథకాలతో సంక్షేమం అమలు చేస్తూనే.. మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల సాధనతో అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాం. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం. ఈ లక్ష్యాలను వేగంగా చేరుకోవాలంటే ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడాలి. టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని నేను విశ్వసిస్తాను. అసాధారణ, వేగవంతమైన పనితీరు చూపితే తప్ప.. విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ ఫలితాలను ప్రజలకు చూపలేం.

**పాలనలో పోటీ పడేందుకే ర్యాంకులు..**

అందుకే ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరూ టీం స్పిరిట్‌తో పనితీరుపై సమీక్షించుకుని పనిచేయాలన్నదే మా ఆలోచన. అందులో భాగంగానే ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ఇచ్చాం. ఫైల్స్ పరిష్కారంలో గురువారం విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి.. ఎవరినీ తక్కువ చేయడానికి కాదు. ఎవరు ఏ స్థానంలో ఉన్నారనేది చెప్పడం ద్వారా ఒకరితో మరొకరు పోటీ పడి పని చేయడానికి, పాలనలో వేగం పెంచేందుకు చేసిన ప్రయత్నమే ఇది.



## విజయసాయి రెడ్డి కౌంటర్ ఎటాక్

- జగన్ విమర్శలకు పరోక్షంగా సమాధానమిచ్చిన విజయసాయి రెడ్డి

**ఏపీ బ్యూరో:** వైసీపీ అధ్యక్షుడు చేసిన విమర్శలకు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఎక్స్ లో విజయసాయి రెడ్డి చేసిన పోస్టులో నేను వ్యక్తిగత జీవితంలోనూ విలువలు, విశ్వసనీయత, క్యారెక్టర్ ఉన్న వాడిని. అందుకే ఎవరికీ, ఎలాంటి ప్రలోభాలకీ లొంగలేదు. భయం అనేది నాలో ఏ అణువు లోనూ లేదు. అందుకే రాజ్యసభ పదవిని, పార్టీ పదవుల్ని, రాజకీయాలను వదులుకున్నా" అని పేర్కొన్నారు.

**జగన్ ఎక్స్ లో చేసిన పోస్టు..**

"మా రాజ్యసభ సభ్యుల్లో సాయిరెడ్డితో కలిపితే పోయింది నలుగురు. రాజకీయాల్లో ఉన్నపుడు విశ్వసనీయతకు అర్థం తెలిసి ఉండాలి. మనంతట మనమే ప్రలోభాలకు లొంగో, భయపడో రాజీపడి అటువైపు పోతే మన వ్యక్తిత్వం, విలువ, విశ్వసనీయత ఏంటి? సాయిరెడ్డికైనా, పోయిన ముగ్గురు ఎంపీలకైనా ఇంకా ఒకరో ఇద్దరో పోతే వాళ్లకైనా అంతే, వైసీపీ ఈ రోజు ఉందీ అంటే వారి వల్ల కాదు. దేవుడి దయ, ప్రజల ఆశీస్సులతోనే ఉంది" అని జగన్ గురువారం అన్నారు



## ఇసుక తవ్వకాలపై సుప్రీంకోర్టులో విచారణ

- జగన్ ప్రభుత్వ హయాంలో ఇసుక అక్రమ తవ్వకాలు జరిగాయని పిటిషన్

**ఏపీ బ్యూరో:** జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఇసుక అక్రమ తవ్వకాలపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ అభయ్ ఎస్.ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. తాము చేస్తున్న ఇసుక అక్రమ తవ్వకాలన్నీ నిలిపివేసినట్లు జయప్రకాశ్ వెంచర్స్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. మరోవైపు గత విచారణ తర్వాత తీసుకున్న చర్యలను వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నివేదిక దాఖలు చేసింది. తదుపరి చర్యలు, తాజాగా తీసుకున్న నిర్ణయాలతో తుది నివేదిక దాఖలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. కేంద్ర పర్యావరణశాఖ గమనించిన విషయాలు, తీసుకున్న చర్యలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణకు ఏప్రిల్ 7కు ధర్మాసనం వాయిదా వేసింది.



## ఏపీలో పెరగనున్న మద్యం ధరలు

**పెంపునకు ఆమోదం తెలిపిన ప్రభుత్వం**

**ఏపీ బ్యూరో:** ఏపీలో మద్యం ధరలు మళ్లీ పెరగనున్నాయి. మద్యం దుకాణదారులకు చెల్లిస్తున్న మార్జిన్ చాలడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో కమిషన్ పెంపునకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇప్పటికే ప్రైవేట్ మద్యం దుకాణాల ఏర్పాటుతో ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గణనీయంగా తగ్గింది. 202324లో దాదాపు రూ. 36వేల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఆదాయంగా లభించింది. దీనిలో డిస్టిలరీలకు చెల్లించిన డబ్బుతోపాటు ఉద్యోగుల జీతాలకు పోగా రూ. 28 30వేల కోట్ల రూపాయల ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది

## ఏడు నెలల్లో రూ. 1.46 లక్షల కోట్లు అప్పులు చేశారు

- కూటమి ప్రభుత్వంపై ఫైర్ అయిన వైసీపీ నేత మల్లాది విష్ణు
- సూపర్ సిక్సు హామీలు ఏమయ్యాయని ప్రశ్నించిన వైసీపీ నేత



**ఏపీ బ్యూరో:** అధికారం కోసం చంద్రబాబు అడ్డగోలు హామీలిచ్చారని.. అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం కుదేలైపోయిందని.. వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పాదయాత్రలో వచ్చిన ప్రతీ సమస్యను వైఎస్ జగన్ మేనిఫెస్టోలో చేర్చారని.. సమాజంలో అసమానతలను తొలగించేందుకు ఆయన కృషి చేశారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రం శ్రీలంక అయిపోతుందని విమర్శించారు. ఎన్నికల్లో రకరకాల హామీలిచ్చి దానికి సూపర్ సిక్స్ అని పేరు పెట్టారు. ఇప్పుడు ఆ సూపర్ సిక్స్ ఏమైపోయిందని చంద్రబాబును ప్రశ్నిస్తున్నాం. ఏడు నెలల కాలంలో లక్షా 46 వేల కోట్ల రూపాయల అప్పుచేసి రికార్డు సృష్టించారు. మమ్మల్ని విమర్శించి.. మాపై తప్పుడు ప్రచారం చేశారు. ఇప్పుడు ప్రతీ మంగళవారాన్ని అప్పులవారంగా మార్చేశారు.. దీనికి చంద్రబాబు, పవన్ సమాధానం చెప్పాలి" అని మల్లాది విష్ణు నిలదీశారు.



## వైసీపీలో చేరిన మాజీ మంత్రి శైలజానాథ్

- కండువా కప్పి ఆహ్వానించిన మాజీ సీఎం వైఎస్ జగన్

**ఏపీ బ్యూరో:** వైఎస్సార్‌సీపీలోకి మాజీ మంత్రి శైలజానాథ్ చేరారు. ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శైలజానాథ్ కు కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శైలజానాథ్‌తో పాటు ఏఐసీసీ మెంబర్, అనంతపురం డీసీసీ మాజీ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి వైఎస్సార్‌సీపీలో చేరారు.

## టీటీడీని రద్దు చేయాలన్న పిటిషన్ కొట్టేసిన సుప్రీంకోర్టు



**తెలంగాణ బ్యూరో:** టీటీడీని రద్దు చేయాలన్న పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. టీటీడీ బోర్డు, తిరుపతి తొక్కిసలాట ఘటనపై రామచంద్ర యాదవ్ ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. సర్వోన్నత న్యాయస్థానం పర్యవేక్షణలో విచారణ జరగాలని, తొక్కిసలాట ఘటనలో పరిహారం పెంచాలని అందులో పేర్కొన్నారు. ఈ క్రమంలో సీజే జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించింది. పిటిషన్‌లో పేర్కొన్న అంశాలపై ఎలాంటి అభిప్రాయం వ్యక్తం చేయడంలేదని పేర్కొంది. పిటిషన్‌పై విచారణకు నిరాకరించింది.

## ప్రలోభాలకు లొంగే వ్యక్తిని కాదు

- మాజీ ఎంపీ మోపిదేవి వెంకటరమణ
- ఇటీవలే వైసీపీని వీడి టీడీపీలో చేరిన మోపిదేవి



**ఏపీ బ్యూరో:** తాను ప్రలోభాలు, ఒత్తిళ్లకు లొంగే వ్యక్తినో, కాదో వైసీపీ అధ్యక్షుడు జగన్ అంతరాత్మకే తెలుసని మాజీ ఎంపీ మోపిదేవి వెంకటరమణ అన్నారు. గురువారం జగన్ చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. ఒత్తిళ్లు, ప్రలోభాలకు లొంగే వ్యక్తినైతే జగన్ అక్రమాస్తుల కేసులో ఇరుక్కునే వాడిని కాదని మోపిదేవి వెంకటరమణ వ్యాఖ్యానించారు. ఇటీవల వైసీపీని వీడి టీడీపీలో చేరిన మరో నేత డొక్కా మాణిక్య వరప్రసాద్ జగన్ వ్యాఖ్యలపై స్పందించారు. విశ్వసనీయత, విలువల గురించి మాట్లాడే హక్కు ఆయనకు లేదన్నారు. జగన్ నైజం, అహంకారం నచ్చకే ఎంతో మంది వైకాపాను వీడుతున్నారని చెప్పారు.

## ఈ నెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

- 28న బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం
- మంత్రులకు సూచనలు చేసిన సీఎం చంద్రబాబు

**ఏపీ బ్యూరో:** ఈనెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నారు. 24న ఉదయం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. 28న 202526 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశముంది. 15 పనిదినాలు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలనే యోచనలో ప్రభుత్వం ఉంది. మొదటి రోజు బీఏసీ తర్వాత సభ ఎన్ని రోజులు జరపాలనేదానిపై నిర్ణయం తీసుకోనున్నారు. అసెంబ్లీ సమావేశాలకు మంత్రులు పూర్తి స్థాయి సబ్జెక్టుతో హాజరు కావాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

- శ్రీవారిని దర్శించుకున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

**ఏపీ బ్యూరో:** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు తిరుమలకు వచ్చిన భక్తులు 23 కంపార్టుమెంట్లలో వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు 10 గంటల్లో సర్వదర్శనం అవుతుందని ఆలయ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 58,908 మంది భక్తులు దర్శించుకోగా 19,549 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల శ్రీవారి హుండీకి రూ. 3.23 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ తిరుమల శ్రీవారిని శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన సీఎస్‌కు ఆలయ అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేదాశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ ఈవో శ్యామలరావు సీఎస్‌ను సన్మానించి, స్వామివారి ఫోటోలను అందజేశారు. కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ ఈవో లోకనాథం తదితరులున్నారు.





## జగన్ మానసిక పరిస్థితి బాగోలేదు

- విశ్వసనీయత కు అర్థం తెలియన వ్యక్తి జగన్
- జగన్ తీరు మారకుంటే రాష్ట్రం నుంచి బయటకు ప్రజలే గెంటేస్తారు
- ఆయన మంచి డాక్టర్ కు చూపించుకోవాలి
- గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**ఏపీ బ్యూరో:** మాజీ సీఎం వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిపై గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి నిప్పులు చెరిగారు. పిచ్చి జగన్మోహన్ రెడ్డి సైకో జగన్మోహన్‌గా మారటమే జగన్ 2.0 అని పేర్కొంది. శవం లెగిస్తే కానీ బయటకు రాని దుర్మార్గుడు జగన్.. విజయమ్మ, షర్మిలా ఆయుష్షు గట్టిది కాబట్టే అతడికి దూరంగా ఉంటున్నారని సంచలన ఆరోపణలు చేశారు. జగన్ తీరు మారకుంటే.. గతసారి 11 సీట్లు ఇచ్చిన ప్రజలు.. ఈసారి చొక్కా పట్టుకుని రాష్ట్రం బయటకు గెంటుతారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రజలు తాడేపల్లి ప్యాలెస్ ముట్టడించటం ఒక్కటే ఇక మిగిలి ఉంది.. ఆ పరిస్థితి తెచ్చుకోవద్దని జగన్ ను హెచ్చరిస్తున్నాను అని మంత్రి సంధ్యారాణి తెలిపింది.

జగన్ మానసిక పరిస్థితిని చూసి జాలిపడి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్యానికి నేను సిఫార్సు చేస్తాను అని ఆమె సెటైర్లు వేసింది. సీఎం రిలీఫ్ ఫండ్ సాయంతోనైనా జగన్ ఓ మంచి డాక్టర్ కు చూపించుకోవాలి అని సలహా ఇచ్చింది. అబద్ధాల్లో ఆస్కార్ పొందే సైకో జగన్మోహన్ రెడ్డి.. అసెంబ్లీకి వెళ్లి మాట్లాడమని ప్రజలు ఎన్నుకుంటే భయపడుతున్నాడన్నారు. జగన్ కు విశ్వసనీయత అనే పదం తెలుగులో రాయటం రాదు, ఇంగ్లీషులో అర్థం తెలీదని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు.

# కేకే లైన్ తో కూడిన రైల్వే జోన్ ఏర్పాటు చేయాలి

- వాల్తేరు డివిజన్ రెండు ముక్కలు చేయడంతో రాష్ట్రానికి రూ. 10, 500 కోట్ల నష్టం
- సీపీఎం నేతల ఆరోపణలు
- కేకే లైన్ ను విశాఖ డివిజన్ లోనే ఉంచాలని అరకు ఎంపీ వినతి
- కేంద్రమంత్రిని కలిసి కోరిన అరకు ఎంపీ




**ఏపీ బ్యూరో:** కేకే లైన్‌తో కూడిన రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని సీపీఎం నేతలు డిమాండ్ చేశారు. వాల్తేర్ డివిజన్‌ను రెండు ముక్కలు చేయడం వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుందన్నారు. 10,500 కోట్ల ఆదాయాన్ని కోల్పోతుందని.. ఆదాయం వచ్చే కేకే లైన్ అంతా ఒరిస్సా పరిధిలో కలిసిపోతుందని సీపీఎం పేర్కొంది. అరకు అభివృద్ధికి ఒరిస్సా మీద ఆధార పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఏం సాధించారని కూటమి నేతలు సంబరాలు జరుపుకుంటున్నారంటూ సీపీఎం నేతలు మండిపడ్డారు. జోన్ ఏర్పాటులో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని సీపీఎం తెలిపింది. కాగా, కేకే లైన్‌ను విశాఖ డివిజన్‌లోనే కొనసాగించాలని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు అరకు ఎంపీ డాక్టర్ గుమ్మా తనూజరాణి వినతి పత్రం అందజేశారు. పార్లమెంట్ భవన్‌లో కేంద్ర మంత్రిని ఎంపీ మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలను వివరించారు.

**తల్లిని బిడ్డను వేరు చేసినట్లే**

విశాఖ పర్యాటక భూభాగంలో అరకులోయ ఉందని.. కేకే లైన్‌ను విశాఖ రైల్వే డివిజన్‌లో ఉంచడం వల్ల అరకులోయ, కిరండూల్ రైల్వే లైన్లు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని వివరించారు. తల్లిలాంటి వాల్తేరు డివిజన్ నుంచి కేకే లైన్‌ను వేరే చేయడం అంటే తల్లి నుంచి బిడ్డను వేరుచేయడమేనని వాపోయారు. రాయగడ డివిజన్‌లో కేకే లైన్‌ను విలీనం చేసే చర్యలను పునఃపరిశీలించాలని కేంద్ర మంత్రికి ఎంపీ విన్నవించారు.



# ప్రెజర్ కుక్కర్‌లో వీటిని వండితే విషమే అవుతాయి!

ప్రెజర్ కుక్కర్.. ప్రస్తుతం ప్రతి ఒక్కరికి ఇంట్లో ఉండే పరికరం. ఇందులో ఎటువంటి సందేహం అక్కర్లేదు. పని తేలికగా అయిపోతుందనో, దాని ముందు గంటల తరబడి నిలబడాల్సిన అసరం ఉండదనో.. ఇలా కారణం ఏదైనా గృహిణులు ప్రెజర్ కుక్కర్‌ను వాడుతుంటారు. అన్నం వండటానికి, కూరలు వండటానికి కూడా ప్రెజర్ కుక్కర్లే ఎంచుకుంటుంటారు. ఇది మన సమయంతో పాటు గ్యాస్‌ను కూడా ఆదా చేస్తుంది. కానీ ఇలా ప్రతి ఆహార పదార్థాన్ని ప్రెజర్ కుక్కర్లో వండేయడం మంచి అలవాటు కాదని ఆరోగ్య నిపుణులు చెప్తున్నారు. కొన్ని ఆహార పదార్థాలను కుక్కర్లో వినియోగించడం ద్వారా వాటి మనకు మేలు జరగడమేమో కూడా కీడు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని అంటున్నారు నిపుణులు. చాలా వరకు ఆహార పదార్థాల్లో ఉండే పోషకాలను కూడా కుక్కర్లు హరిస్తాయని, వాటిని తినడం వల్ల మన శరీరానికి కావాల్సిన పోషకాలు అందవని, అది అనేక ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుందని నిపులు చెప్తున్న మాట. మరి ఇంతకీ ప్రెజర్ కుక్కర్లో వండకూడదని ఆహార పదార్థాలేంటో ఒకసారి తెలుసుకుందామా..

### అన్నం..



అవును.. కుక్కర్లో అన్నం వండటం ద్వారా అన్నంతో ఉండే పోషకాలన్నీ పోతాయి. బియ్యం కడిగి పెడితే రెండంటే రెండు విజిల్స్ తో ఉడికిపోతుంది కదా అని రోజు ప్రెషర్ కుక్కర్లోనే అన్నం వండుతుంటారు. కానీ ఇలా చేస్తుంటే ప్రమాదాన్ని కొన్ని తెచ్చుకున్నట్లే. ఎందుకంటే అన్నాన్ని ప్రెషర్ మీద వండటం వల్ల అందులోని అక్రిలమైడ్ అనే పిండి పదార్థం హానికర రసాయనాన్ని విడుదల చేస్తుంది. అన్నాన్ని ఎప్పుడూ తక్కువ మంట మీద అలాగే గాలి తాకేగిన్నెలోనే వండాలి. అప్పుడే అది రుచితో పాటు ఆరోగ్యాన్ని కూడా అందిస్తుంది.

### చిక్కుళ్లు, బీన్స్..

శనగలు, బఠానీలు, చిక్కుళ్లు, బీన్స్ వంటివి ఉడకడానికి కాస్త ఎక్కువ సయమం తీసుకుంటాయి. పైగా కూర అడుగంట కుండా ఉంటడేందుకు వీటిని మధ్య మధ్యలో కలుపుతూ ఉండాలి. అందుకే వీటిని ప్రెషర్ కుక్కర్లో వేసి వండుతుంటారు గృహిణులు. కానీ వీటిని కుక్కర్లో వండకూడదట. ఎందుకంటే.. వీటిల్లో లెక్టిన్ అనే పదార్థం ఉంటుంది. ప్రెషర్ కుక్కర్‌లో వండడం వల్ల ఇది విష పదార్థంగా మారుతుంది.పైగా రుచితో కూడా తేడా కనిపిస్తుంది. వీటిని తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు, ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు రావచ్చు. కనుక కాస్త ఓపిక తెచ్చుకని, సమయం కుదుర్చుకుని వీటిని గిన్నెలో వండండి.



### బంగాళాదుంపలు..



బంగాళదుంపలు వండటంలో వాటిని ముందుగా ఉడకబెట్టే ప్రక్రియ చాలా ముఖ్యమైనది. అయితే వీటిని త్వరగా ఉడికించేందుకు కుక్కర్లో వేస్తుంటారు. మీకు కూడా ఈ అలవాటు ఉంటే వెంటనే మార్చుకోవాలని హెచ్చరిస్తున్నారు ఆహార నిపుణులు. ప్రెషర్ కుక్కర్లో బంగాళాదుంపలకు వండటం ఆరోగ్యానికి హానికరమట. ఎందుకంటే.. వీటిలో పిండి పదార్థం ఎక్కువగా ఉంటుంది. జనరల్ ఆఫ్ సైన్స్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ చేసిన ఒక అధ్యయనం ప్రకారం ప్రెషర్ కుక్కర్లో వండడం వల్ల బంగాళాదుంపల్లోని పిండి పదార్థం ఒక రకమైన రసాయనంగా ఏర్పడుతుంది, ఇది ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. అలాగే దీంట్లోని పోషక విలువలు కూడా తగ్గిపోతాయి.

### వేపుళ్లు

ప్రెషర్ కుక్కర్‌ను ఆవిరిలో వండే ఆహార పదార్థాలను వండడానికి మాత్రమే ఉపయోగించాలి. డీప్‌ఫ్రైడ్ ఆహార పదార్థాలను దీంట్లో వండడం వల్ల రుచి మాత్రమే కాదు, మీ వంట అనుభవం కూడా చెడిపోతుంది. ప్రెషర్ కుక్కర్‌ను ఎప్పుడూ డీప్ ఫ్రై రెసిపీలకు ఉపయోగించకండి. ప్రెషర్ కుక్కర్‌ను ఎక్కువ ఉష్ణోగ్రతలో నూనెను వేడి చేయడానికి రూపొందించలేదు. అలా చేస్తే ఫ్రైడ్ ఫుడ్ రుచి బాగుండదు అలాగే ప్రెషర్ కుక్కర్ కూడా చెడిపోతుంది.

### ఆకుకూరలు..

**పాలకూర వంటి ఇతర ఆకుకూరలను కూడా ప్రెషర్ కుక్కర్‌లో వండకూడదు. ప్రెషర్ కుక్కర్‌లో ఆకుకూరలు వండడం వల్ల వాటిలోని ఆక్సాలేట్స్ కరిగి, మూత్రపిండాల్లో రాళ్లకు కారణం కావచ్చు. అంతేకాకుండా, ప్రెషర్ కుక్కర్‌లో వండడం వల్ల ఆకుకూరల పోషకాలు నశించి, రంగు, రుచి కూడా దెబ్బతింటాయి.**

# ఒక వ్యక్తి రోజుకు ఎంత దూరం నడవాలి?



నడక ఆరోగ్యానికి మంచిదే.. అని ప్రతి ఒక్కరికీ తెలుసు. ఆరోగ్య నిపుణులు, వైద్యులు కూడా ఇదే మాట చెప్తారు. ప్రతి రోజూ ప్రతి వ్యక్తి కచ్చితంగా 10వేల అడుగు నడవాలని, అప్పుడు ఆరోగ్యంగా ఉంటారని చెప్తున్నారు. ఇలా ప్రతి రోజూ పది వేల అడుగు సగటున వేస్తే వారి గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుందని వైద్యులు చెప్తున్న మాట. కానీ ప్రస్తుత బిజీ లైఫ్ కారణంగా చాలా మంది ఇందులో సగం అంటే 5వేల అడుగు కూడా రోజూ నడవడం లేదు. ఇది ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని, అనేక ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుందని వైద్యులు చెప్తున్నారు. అంతేకాకుండా 10వేల అడుగులు అనేది ఒక కొండగుర్తు లాంటిది మాత్రమే అని, వయసు బట్టి ప్రతి రోజూ వేయాల్సిన అడుగుల సంఖ్య మారుతుందని నిపుణులు చెప్తున్నారు. ప్రతి రోజూ నడవడం వల్ల మన గుండె ఆరోగ్యంగా పనిచేస్తుంది. ఎముకలు బలపడతాయి, కండరాలు పటిష్టం అవుతాయి, కేలరీలు తగ్గుతాయి, ఇన్సులిన్ నియంత్రణ పెరుగుతుంది, ఆయుష్షు ను కూడా పెంచుతుంది, మానసిక ఒత్తిడికి చెక్ పెట్టొచ్చు, రోగ నిరోధక శక్తిని పెంచుతుంది, పేగు ఆరోగ్యాన్ని కూడా పెంచుతుందని వైద్యులు చెప్తున్నారు. మరి రోజుకు ఎవరు ఎన్ని అడుగు వేయాలో తెలుసా..

స్వీడన్‌లోని కోల్‌మార్ విశ్వవిద్యాలయంలో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, ఒక వ్యక్తి తన వయస్సును బట్టి నడవాలి. ఎందుకంటే ఇది బరువును అదుపులో ఉంచుతుంది. అదే సమయంలో, జీవనశైలి సంబంధిత వ్యాధుల ప్రమాదం కూడా తక్కువగా ఉంటుంది. మధుమేహం, అధిక రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు కూడా తగ్గుతాయని ఈ అధ్యయనంలో తెలిపారు. దీని ప్రకారం.. 6 నుంచి 17 ఏళ్ల వయసులో ఉన్న వారు రోజుకు కనీసం 15 వేల అడుగులు నడవాలి. అయితే అమ్మాయిలు 12 వేల అడుగులు నడవాలని పరిశోధకులు చెబుతున్నారు.

అలాగే 18 నుంచి 40 ఏళ్ల మధ్య వయసులో ఉన్న వారు స్త్రీ, పురుషులు ఇద్దరూ రోజుకు కనీసం 12 వేల అడుగులు నడవాలని నిపుణులు చెబుతున్నారు. ఇక 40 ఏళ్లు పైబడిన వారిలో సహజంగానే ఆరోగ్య సంబధిత సమస్యలు మొదలవుతాయి, కాబట్టి ఈ వయసులో వారు రోజుకు 11 వేల అడుగులు నడవాలి. 50 ఏళ్లు పైబడిని వారు రోజుకు 10 వేల అడుగులు నడవాలని నిపుణులు చెబుతున్నారు. ఇక 60 ఏళ్లు పైబడిన వాళ్లు రోజుకు 8 వేల అడుగులు నడిస్తే సరిపోతుందని సూచిస్తున్నారు. అంతేకాకుండా ఒకదేశంలోని ప్రజలు రోజుకు ఎన్ని వేల అడుగులు సగటున వేస్తున్నారు అన్న దానిని బట్టే ప్రపంచంలో అత్యంత సోమరి దేశాల జాబితాను కూడా విడుదల చేశారు కొందరు శాస్త్రవేత్తలు. ఆ లెక్కలు ఎలా ఉన్నాయంటే..

ప్రపంచంలో అత్యధిక శాతం సోమరిపోతులను కలిగి ఉన్న దేశంగా ఇండోనేషియా నిలిచింది. ఇండోనేషియాలోని ప్రజలు రోజులో కేవలం 3513 అడుగులు మాత్రమే వేస్తారు. అంటే తక్కువగా నడిచే ప్రజలను కలిగి ఉన్న దేశం ఇది. ఇండోనేషియా తర్వాత స్థానంలో సౌదీ అరేబియా ఉంది. సోమరిపోతుల దేశంలో సెకండ్ ప్లేస్ లో నిలిచింది. సౌదీ అరేబియాలోని ప్రజలు 3807 అడుగులు మాత్రమే రోజుకు వేస్తారు. వేడి వాతావరణం కలిగిన ఈ సౌదీ అరేబియాలో తక్కువ శారీరక శ్రమ చేస్తూ ఉంటారు అరేబియన్‌లు చాలామంది సౌదీలో ఇంటి లోపల ఉండడానికి ఇష్టపడతారు. ఈ జాబితాలో మలేషియా మూడో స్థానంలో నిలిచింది. ఈ దేశ ప్రజలు రోజులో 3963 అడుగులు వేస్తారు. పట్టణీకరణ ఎక్కువ కావడం, మోటారు రవాణా ప్రాధాన్యత పెరగడంతో నడిచే వారి సంఖ్య చాలా తగ్గిపోయింది.

ఫిలిప్పీన్స్ నాలుగో స్థానంలో నిలిచింది. ఇక్కడ ప్రజలు సగటున రోజుకు 4008 అడుగులు మాత్రమే నడుస్తారు. తక్కువ చురుకైన ప్రజలను కలిగి ఉన్న దేశాలలో ఇది ఒకటి. అయిదో స్థానంలో దక్షిణాఫ్రికా ఉంది. రోజుకు 4105 అడుగులు మాత్రమే నమోదు చేస్తోంది. ఆ తర్వాత ఈజిప్టు, బ్రెజిల్ దేశాలు నిలిచాయి. ఇక భారతదేశంలోని ప్రజలు రోజుకు 4297 అడుగులు వేస్తున్నట్టు అధ్యయనం తెలిసింది. పట్టణీకరణ, జీవనశైలిలో మార్పులు కారణంగా... ఇంత తక్కువ నడకను ప్రజలు నడుస్తున్నట్టు ఈ అధ్యయనం చెబుతోంది. కారణం ఏదైనా రోజువారీ నడక తగ్గిపోతే ఆరోగ్య సమస్యలు వస్తాయని, కావున ప్రతి ఒక్కరూ రోజూ నడవడం అలవాటు చేసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

# ఎంతకీ డార్క్ సర్కిల్స్ తగ్గట్లేదా.. ఇలా ట్రై చేయండి..

డార్క్ సర్కిల్స్.. ప్రస్తుతం అబ్బాయిలు, అమ్మాయిలు అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ ఇబ్బంది పెడుతున్న సమస్య. దీని వల్ల పెద్దగా ఎటువంటి సమస్య లేకపోయినా.. చూడటానికి అందవికారంగా ఉంటుందని యువత భావిస్తుంది. కళ్ల చుట్టూ నల్లటి పొర అల్లుకున్నట్లు కనిపిస్తే ఏమైనా బాగుంటుందా? అని యువత ప్రశ్నిస్తున్నారు. ఇవి ఏర్పడటానికి కారణాలు చాలానే ఉంటాయి. అధిక ఒత్తిడి, శరీరంలో పెరిగే ఉష్ణోగ్రతలు, సరైన నిద్రలేకపోవడం ఇలా ఎన్నో కారణాలు డార్క్ సర్కిల్స్‌కు దారితీస్తాయి. వీటి నుంచి విముక్తి పొందడం కోసం యువతీయువకులు అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. కొందరు డాక్టర్లను కూడా కన్సల్ట్ అవుతుంటారు. మరికొందరు మార్కెట్లో లభించే, ప్రకటనల్లో కనిపించే బ్యూటీ ప్రొడక్ట్స్ వాడుతుంటారు. కానీ వాటి ఫలితం ఏమాత్రం కనిపించదు. దీంతో చాలా మంది యువత ఆత్మన్యూనతకు గురవుతుంటారు. తమ కాన్ఫిడెన్స్‌ను కోల్పోతుంటారు. నలుగురిలో నిల్చుని మాట్లాడాలంటే అనీజీగా ఫీల్ అవుతుంటారు. అయితే ఆయుర్వేద నిపుణులు మాత్రం అసలు ఇది సమస్యే కాదని, కొన్ని ఇంటి చిట్కాలతో డార్క్ సర్కిల్స్‌ను తరిమి కొట్టొచ్చని చెప్తున్నారు. ఆ హోమ్ రెమెడీస్ ఏంటంటే..

### టమాట, నిమ్మరసం



**టమాటల్లో లైకోపీన్, ఇది ఓ యాంటీ ఆక్సిడెంట్. ఇది పిగ్మంటేషన్‌ని తగ్గిస్తుంది. అదే విధంగా, నిమ్మరసంలో బ్లీచింగ్ గుణాలు ఎక్కువగా ఉంటాయి. ఇక టమాట జ్యూస్‌లో ఓ టీ స్పూన్‌లో నిమ్మరసం వేసి బాగా కలపాలి. దీనిని కళ్ల కింద అప్లై చేసి 10 నిమిషాల పాటు ఉంచి ఆ తర్వాత క్లీన్ చేసుకోవాలి. దీనిని వారానికి 2, 3సార్లు వాడొచ్చు**

### అలోవెరా జెల్

అలోవెరా జెల్‌లో హైడ్రేటింగ్ గుణాలు ఉన్నాయి. ఇది కూడా డార్క్ సర్కిల్స్‌ని దూరం చేస్తాయి. దీనికోసం కొద్దిపాటు అలోవెరా జెల్‌ని తీసుకుని కళ్ళ కింద, చుట్టూ మసాజ్ చేసి 10 నుంచి 15 నిమిషాల పాటు మసాజ్ చేయాలి. రాత్రంతా ఉంచి ఆ తర్వా ఉదయాన్నే క్లీన్ చేసుకోండి. దీంతో కంటి నల్లని వలయాలు మాయమవుతాయి. గమనిక : నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు

### బాదం ఆయిల్, విటమిన్ ఇ

బాదం ఆయిల్‌లో కూడా నేచురల్ గుణాలు ఉన్నాయి. ఇవి స్కిన్ హైడ్రేట్ చేస్తాయి. కళ్లకింద ఉన్న చర్మం చాలా డెలికేట్‌గా ఉంటుంది. మనం విటమిన్ ఇ రాయడం వల్ల అందులోని యాంటీ ఆక్సిడెంట్ డ్యామేజ్‌ని రిపేర్ చేస్తుంది. దీనికోసం రెండు చుక్కల ఆల్మండ్ ఆయిల్ లేదా విటమిన్ ఆయిల్ తీసుకుని మెల్లిగా కళ్లకింద అప్లై చేయండి. రెగ్యులర్‌గా అప్లై చేస్తే కంటికింది నల్లని వలయాలు తగ్గుతాయి.



### దోసకాయ ముక్కలు



**కంటి చుట్టూ ఉన్న నల్లని వలయాలని దూరం చేసేందుకు దోసకాయ ముక్కలు చాలా బాగా పనిచేస్తాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. పైగా నేచురల్ ఆస్ట్రిజెంట్‌లా పనిచేస్తుంది. ఇందులోని గుణాలు స్కిన్‌ని స్మూత్ అండ్ సాఫ్ట్‌గా చేసి మచ్చలు, వలయాలని దూరం చేస్తాయి. దీనికోసం దోసకాయల్ని ముక్కలుగా కట్ చేసి కళ్లపై ఉంచాలి. 10 , 15 నిమిషాల తర్వాత తీసేయాలి. ఇది రోజుకి రెండు సార్లు చేయండి.**

# మెప్పించని ఆర్బీఐ నిర్ణయాలు...

**స్టాక్ మార్కెట్లకు నష్టాలు**

**బ్యాంకుల్లో లిక్విడిటీ పెంచేందుకు చర్యలు తీసుకోని ఆర్బీఐ**

**197 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్**

**43 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ**



**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజు నష్టాల్లో ముగిశాయి. ఆర్బీఐ మానిటరీ పాలసీ నిర్ణయాలు ఇన్వెస్టర్లను మెప్పించలేకపోయాయి. రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించినప్పటికీ... బ్యాంకుల్లో లిక్విడిటీ పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఇన్వెస్టర్ల సెంటిమెంట్ ను దెబ్బతీసింది. ఈ క్రమంలో శుక్రవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 197 పాయింట్లు నష్టపోయి 77,860కి పడిపోయింది. నిఫ్టీ 43 పాయింట్లు కోల్పోయి 23,559 వద్ద స్థిరపడింది.

**బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:**

టాటా స్టీల్ (4.34%), భారతి ఎయిర్ టెల్ (3.60%), జొమాటో (2.10%), మహీంద్రా అండ్ మహీంద్రా (1.86%), అల్ట్రాటెక్ సిమెంట్ (1.45%).

**టాప్ లూజర్స్:**

ఐటీసీ (-2.38%), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (-2.03%), అదానీ పోర్ట్స్ (-1.44%), టీసీఎస్ (-1.31%), ఐసీఐసీఐ (-1.19%).

## లోన్లు తీసుకున్న వారికి గుడ్‌న్యూస్..

**వడ్డీరేట్లు తగ్గించిన ఆర్బీఐ**



**ముంబై:** ఆర్బీఐ శుభవార్త తెలిపింది. కీలక వడ్డీ రేట్లను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. వడ్డీరేట్లను సవరించడంతో లోన్లు తీసుకున్న వారికి ఉపశమనం కలగనుంది. ఈ మేరకు ఆర్బీఐ ఓ ప్రకటన విడుదల చేసింది. వడ్డీ రేట్లు తగ్గడంతో దేశంలోని కోట్లాది మంది గృహ రుణ కొనుగోలుదారులకు భారీ ఊరట లభించనుంది. ఈ మేరకు రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక ప్రకటన చేశారు.

### సామాన్య ప్రజలకు ఊరట..

రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించినట్లు సంజయ్ మల్హోత్రా తెలిపారు. 6.50 శాతం ఉన్న రెపో రేటును 6.25 శాతానికి తగ్గించామన్నారు. ఆర్‌బీఐ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు స్వీకరించిన తర్వాత జరిగిన తొలి సమావేశంలోనే వడ్డీ రేట్లను తగ్గించడం గమనార్హం. గడిచిన ఐదేళ్లలో తొలిసారి రెపో రేటును తగ్గించడంతో సామాన్య ప్రజలకు ఊరట కలిగింది. మే 2023 తర్వాత నుంచి కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ యథాతథంగా ఉంచింది.

### రెపో రేట్ల తగ్గింపుపై సమర్థన

లోన్లపై ఈఎంఐ తగ్గించాలనే డిమాండ్ ఎంతోకాలంగా ఉంది. ఆర్‌బీఐ ఎంపీసీపై కూడా చాలా ఒత్తిడి ఉంది. గత కొన్ని సమావేశాల్లో ఎంపీసీలోని కొందరు సభ్యులు రెపో రేట్ల తగ్గింపును సమర్థించారు. కానీ ఎక్కువ మంది సభ్యులు మాత్రం రెపో రేటును మార్చకుండా అలాగే ఉంచాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా వడ్డీ రేట్లు తగ్గించాలని ఆర్బీఐపై ఒత్తిడి పెంచింది. అయితే సంజయ్ మల్హోత్రా ఆర్‌బీఐ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రెపో రేటులో సవరణలు చేస్తారని చాలామంది భావించినట్లుగానే ఈ నిర్ణయం తీసుకున్నారు.

## తగ్గేదేలే అంటున్న బంగారం..

**మూడో రోజూ జంప్..**



**న్యూఢిల్లీ:** దేశంలో బంగారం ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. కొండెక్కుతున్న ధరలతో ఊహకు అందనంత వేగంగా సరికొత్త రికార్డులకు చేరుతోంది. అంతర్జాతీయంగా చోటుచేసుకుంటున్న పరిణామాలతోపాటు.. పెళ్లిళ్ల సీజన్ మొదలు కావడంతో బంగారం ధర శర వేగంతో దూసుకుపోతోంది. ధరలు ఎప్పటికప్పుడు రికార్డు స్థాయికి చేరుతున్నప్పటికీ.. బంగారం కొనుగోలు విషయంలో జనాలు ఏ మాత్రం తగ్గేదేలే అంటున్నారు. ఇటీవల రూ. 86 వేల పైకి చేరిన బంగారం ధర ఆ తర్వాత కూడా స్థిరంగా పెరుగుతూనే ఉంది. తాజాగా రూ. 87 వేలు దాటింది.

తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణంలో.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.87,400 వేలు ఉండగా.. 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.80 వేలుగా నమోదైంది. వెండి ధర ఐదు రోజుల తరువాత పెరిగింది. శుక్రవారం కిలో వెండి రూ. 97,302 వద్ద కొనసాగుతోంది.

పెళ్లిళ్లు, శుభకార్యాలు అనగానే ముందుగా గుర్తొచ్చేది బంగారమే. అంతగా మన సంస్కృతి, సంప్రదాయాలతో ముడిపడిపోయింది. అంతేకాదు.. పెట్టుబడికి పెట్టాలనుకునే వారికి పసిడి మంచి సాధనం. పసిడితో పాటు వెండికీ మంచి గిరాకీనే ఉంది. అందుకే వీటి ధరలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ఎంతో ముఖ్యం.

### కొనుగోలు దారుల ఆందోళన..

బంగారం ధరలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో పసిడి ఆభరణాలు కొనుగోలు చేసే వారికి చుక్కలు కనిపిస్తున్నాయి. రోజురోజుకూ పెరుగుతున్న బంగారం ధర, నగలు కొనుగోలు చేసే వారికి ఆందోళన కలిగిస్తున్నాయి. బంగారం ధరలు గత వారం రోజులుగా భారీగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం బంగారం ధర ఆల్ టైం గరిష్ట స్థాయిని తాకింది. అంతేకాదు బంగారం ధర బడ్జెట్ అనంతరం మరింత భారీగా పెరిగింది. ప్రస్తుతం బంగారం ధర చరిత్రలో మొదటిసారిగా రూ. 87 వేలు దాటింది. ధరల పెరుగుదల ఇలానే కంటిన్యూ అయితే.. అతి త్వరలోనే లక్ష రూపాయలు దాటడం ఖాయంగా కనిపిస్తోందని నిపుణులు అంచనా .

# జాతీయ క్రీడల్లో తెలుగు అథ్లెట్ల జోరు

**ఆంధ్రప్రదేశ్ బీచ్ వాలీబాల్ టీమ్ గోల్డ్ మెడల్ సొంతం**

**ఉత్తరాఖండ్:** ఉత్తరాఖండ్ వేదికగా ప్రతిష్టాత్మక 38వ జాతీయ క్రీడలు జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఈ క్రీడల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన అథ్లెట్లు మంచి ప్రదర్శన చేస్తున్నారు. తమ అద్భుత ప్రదర్శనలతో పతకాలను ఖాతాలో వేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఈ క్రీడల్లో ఆంధ్ర, తెలంగాణ, ఖాతాల్లో మరిన్ని పతకాలు వచ్చి చేరాయి. ఆంధ్రప్రదేశ్ బీచ్ వాలీబాల్ టీమ్ గోల్డ్ మెడల్ ను సొంతం చేసుకుంది. ఈ తుది పోరులో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిథ్యం వహించిన కె.మణికంఠరాజు, ఎల్.దివ్యసాయి ద్వయం.. 25-23, 21-19 తేడాతో తమిళనాడు జోడీపై విజయాన్ని అందుకుంది. తద్వారా పసిడి పతకాన్ని ముద్దాడింది. ఇక బాక్సింగ్ 91 ప్లస్ కిలోల విభాగంలో తెలంగాణకు చెందిన బాక్సర్ అబ్దుల్ జావేద్ కాంస్యం పతకాన్ని గెలుచుకున్నాడు. ఈ జాతీయ క్రీడల్లో ఆర్చరీ విభాగంలో సీనియర్ దీపిక కుమారి, 18 ఏళ్ల జుయెల్ సర్కార్ విజయం సాధించారు. మహిళల రికర్వ్ సింగిల్స్ ఫైనల్ లో దీపిక 6-4 తేడాతో అంకిత (బిహార్)పై పోరాడి గెలిచింది. అయితే పురుషుల రికర్వ్ సింగిల్స్‌లో స్టార్ ఆర్చర్ తరుణ్ దీప్ రాయ్‌కు మాత్రం నిరాశే ఎదురైంది. సెమీ ఫైనల్లో తరుణ్ 2-6 తేడాతో 18 ఏళ్ల జుయెల్‌పై పరాజయం పొందాడు. అయినప్పటికీ అతడు బ్రాంజ్ మెడల్ ను సంపాదించుకున్నాడు. కంచు పోరులో ఇంద్ర చంద్‌ను తరుణ్ దీప్ 6-4 తేడాతో ఓడించి కాంస్య పతకాన్ని అందుకున్నాడు. ఇక రికర్వ్ టీమ్ విభాగంలో ఝూర?ండ్ జట్టు విజేతగా నిలిచింది. దీపిక, అంకిత భాకత్, కోమలిక, తమన్నాతో కూడిన మహిళల జట్టు 0-6 తేడాతో మహారాష్ట్ర జట్టును ఓడించింది.



## గంభీర్‌తో రోహిత్ మంతనాలు

**న్యూఢిల్లీ:** ఇంగ్లాండ్ తో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్ లో తొలి మ్యాచ్ లో గెలిచి భారత్ శుభారంభం చేసిన సంగతి తెలిసిందే. నాగపూర్ లో జరిగిన ఈ మ్యాచ్ లో నాలుగు వికెట్లతో గెలిచింది. శుభమాన్ గిల్, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్ అర్థ సెంచరీలతో సత్తా చాటడంతో సునాయాసంగా ఇండియా విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో గెలవడంతో ఈనెల 19 నుంచి జరిగే ఐసీసీ చాంపియన్స్ టోర్నీ సన్నాహకాలను మెరుగ్గా ప్రారంభించినట్లు అయింది. ఇక మ్యాచ్ ముగిశాక భారత కెప్టెన్ రోహిత్ శర్మ, హెడ్ కోచ్ గౌతం గంభీర్ ఏదో దీర్ఘంగా మాట్లాడుకుంటూ కనిపించారు. గంభీర్ ఏదో అడుగుతూ సీరియస్ గా హిట్ మ్యాన్ వైపు చూస్తుంటే, రోహిత్ అతనికి వివరణ ఇస్తున్నట్లు కనిపిస్తోంది. సోషల్ మీడియాలో ఈ సంఘటనకు సంబంధించిన క్లిప్పింగ్ వైరలైంది. ఈ వీడియోపై తమదైన శైలిలో కామెంట్లు పెడుతూ, లైకులు, షేర్లు చేస్తున్నారు. ఇక 51 సెకండ్లపాటు ఉన్న ఈ వీడియలో గంభీర్, రోహిత్ ఏం మాట్లాడారో అర్థం కావడం లేదు. కానీ, మ్యాచ్ కు సంబంధించిన విషయాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఇక ఎన్నో ఆశలతో నాగపూర్లోకి అడుగు పెట్టిన అభిమానులను రోహిత్ మరోసారి నిరాశ పర్చాడు. కేవలం రెండు పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ కు చేరాడు. గతేడాది ద్వితీయార్థం నుంచి బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలతో జరిగిన టెస్టు సిరీస్ లలో రోహిత్ విఫలమయ్యాడు. ప్రతిష్టాత్మక చాంపియన్స్ ట్రోఫీ వరకైనా గాడిన పడతాడని ఆశించిన అభిమానులకు చుక్కెదురైంది. ఈ సిరీస్ లో తను సత్తా చాటడం అత్యవసరం. లేకపోతే చాలా ఒత్తిడితో మెగాటోర్నీలో బరిలోకి దిగాల్సి ఉంటుంది. అక్కడా విఫలమైతే తన అంతర్జాతీయ కెరీర్ కు ఎండ్ పడే



అవకాశముంది. ప్రత్యేకమైన వ్యూహంతోనే అక్షర్ పటేల్ ను బ్యాటింగ్ ఆర్డర్లో ముందు పంపించామని మ్యాచ్ అనంతరం రోహిత్ తెలిపాడు. స్పిన్నర్లు బౌలింగ్ చేస్తున్న వేళ ఇద్దరు లెఫ్టాండర్లు ఉండాలని భావించామని, అందుకే అక్షర్ ను ముందు పంపించామని పేర్కొన్నాడు. తనకు అప్పగించిన పనిని అద్భుతంగా అక్షర్ పూర్తి చేశాడని, అయ్యర్ వికెట్ కోల్పోయి జట్టు ఒత్తిడిలో ఉన్న టైంలో తను అద్భుతంగా ఆడాడని కితాబిచ్చాడు. గిల్, అక్షర్ కలిసి సెంచరీ భాగస్వామ్యంతో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఇక చాలాకాలం తర్వాత వన్డేలు ఆడామని, తొలి మ్యాచ్ లోనూ శుభారంభ దక్కడంపై రోహిత్ ఆనందం వ్యక్తం చేశాడు. ఆరంభంలో ఇంగ్లాండ్ జోరుమీదున్నప్పటికీ, తాము పుంజుకున్నామని పేర్కొన్నాడు. ఇక చాంపియన్స్ ట్రోఫీకి వెళ్లడానికి తాము సిద్ధంగా ఉన్నామని, ఇదే తరహా ఆటతీరును ప్రదర్శించాలని సహచరులకు సూచించాడు. తొలి వన్డేలో గెలిచిన భారత్ 1-0తో ఆధిక్యంలో నిలిచింది. రెండో వన్డే కటక్ వేదికగా ఆదివారం జరుగుతుంది.

## వాళ్లు ప్రేమగా కేన్ మామ అని పిలుస్తుంటే భలే బాగుండేది!

**కేన్ విలియంసన్ కీలక వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ:** తెలుగువాళ్లకు అంత ఈజీగా ఎవ్వరూ నచ్చరు, ఒక్కసారి నచ్చితే మాత్రం అస్సలు వదలరు. తెలుగువాళ్ల అభిమానం చురగొన్న క్రికెటర్లలో డేవిడ్ వార్నర్, కేన్ విలియంసన్ ముందు వరుసలో ఉంటారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకి కెప్టెన్సీ చేసిన ఈ ఇద్దరూ, తెలుగువాళ్లకు ఎంతో చేరువయ్యారు. అయితే టీమ్ మేనేజ్‌మెంట్‌తో గొడవల కారణంగా డేవిడ్ వార్నర్, సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్‌కి దూరం కాగా, ఫామ్ కోల్పోయిన కేన్ విలియంసన్‌ని ఆరెంజ్ ఆర్మీ రిటైన్ చేసుకోలేదు.. 2025 మెగా వేలంలో డేవిడ్ వార్నర్‌తో పాటు కేన్ విలియంసన్ కూడా అమ్ముడుపోని ప్లేయర్ల లిస్టులో చేరాడు. అలాగే సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్‌కి ఆడిన జానీ బెయిర్‌స్టో కూడా ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలంలో అమ్ముడుపోలేదు.

ప్రస్తుతం కేన్ విలియంసన్, సౌతాఫ్రికా20 లీగ్‌లో దర్బన్ సూపర్ జెయింట్స్ టీమ్ తరుపున ఆడుతున్నాడు. ఈ టీమ్‌లో సభ్యుడిగా ఉన్న హెన్రిచ్ క్లాసిన్, కేన్ విలియంసన్‌ని ఇంటర్వ్యూ చేశాడు. 'నీకు బాగా నచ్చిన, ఇష్టమైన నిక్ నేమ్ ఏంటి?' అని కేన్ విలియంసన్‌ని ప్రశ్నించాడు హెన్రీచ్ క్లాసిన్.. దానికి కేన్ విలియంసన్... 'నేను ఇండియాలో ఐపీఎల్ ఆడేటప్పుడు అందరూ నన్ను కేన్ మామ, కేన్ మామ అని పిలిచేవాళ్లు. అప్పట్లో నాకు దాని అర్థం ఏంటో తెలుసుకోవడానికి కొంత సమయం పట్టింది. కానీ ఓ ప్లేయర్‌ని సొంత మనిషిలా అనుకుంటున్నారని తెలిశాక ఆ నిక్ నేమ్ నాకు



చాలా నచ్చింది..' అంటూ చెప్పుకొచ్చాడు... హెన్రిచ్ క్లాసిన్, ప్రస్తుతం సన్‌రైజర్స్ హైదరాబాద్ తరుపున ఆడుతున్నాడు. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు రూ.23 కోట్లకు రిటైన్ చేసుకుంది సన్‌రైజర్స్ హైదరాబాద్. ఐపీఎల్ 2025 రిటెన్షన్స్‌లో అత్యధిక ధర దక్కించుకున్న ప్లేయర్‌గా నిలిచాడు హెన్రిచ్ క్లాసిన్.. సౌతాఫ్రికా20 2025 సీజన్‌లో ఎంఐ కేప్ టౌన్ జట్టు ఫైనల్ చేరింది. పరల్ రాయల్స్, సన్‌రైజర్స్ ఈస్టరన్ కేప్ జట్ల మధ్య జరిగే రెండో క్వాలిఫైయర్‌లో గెలిచిన జట్టు, ఎంఐ కేప్ టౌన్‌తో ఫిబ్రవరి 8న ఫైనల్ మ్యాచ్ ఆడుతుంది. గత రెండు సీజన్లలో ఎస్ఏ20 టైటిల్‌ని సన్‌రైజర్స్ ఈస్టరన్ కేప్ గెలిచిన విషయం తెలిసిందే.

## శ్రేయస్ అయ్యర్‌ను ఎలా బెంచ్‌కు పరిమితం చేస్తారు?

**సెకండ్ డౌన్‌లో ఎవరొస్తారు?**

**ఆకాశ్ చోప్రా కీలక వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ:** ఇంగ్లాండ్‌తో తొలి వన్డే మ్యాచ్ లో టీమిండియా ఘన విజయం సాధించడంలో శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్ కీలకంగా వ్యహరించారు. అయితే వీరిలో శ్రేయస్ అయ్యర్.. విరాట్ కోహ్లీ కి మోకాలి వాపు కారణంగా తుది జట్టులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు రెండో వన్డే కోసం విరాట్ రెడీ అవ్వడంతో మళ్లీ అయ్యర్ ను పక్కన పెట్టనున్నారని తెలిసింది. ఈ నేపథ్యంలో స్పందించిన పలువురు మాజీ క్రికెటర్లు.. ఇది సరైన తీరు కాదని విమర్శిస్తున్నారు. "శ్రేయస్ అయ్యర్ తన స్థానంపై గురించి చేసిన వ్యాఖ్యలను తీసుకోవాడనికి ప్రయత్నిస్తున్నాను. కోహ్లీ ఫిట్‌గా లేదని శ్రేయస్ అయ్యర్ కు ఛాన్స్ వచ్చింది. అయితే, వన్డే వరల్డ్ కప్‌లో నాలుగో స్థానంలో దిగి 500కు పైగా పరుగులు చేసిన తొలి టీమిండియా బ్యాటర్ అతడు. అలాంటోడిని ఎలా బెంచ్‌కు పరిమితం చేస్తారు? ఒకవేళ అతడు ఆడకపోతే సెకండ్ డౌన్‌లో ఎవరొస్తారు? విరాట్ కోహ్లీ ఏమైనా ఆడతాడా? లేదంటే గిల్‌ను నాలుగో స్థానంలోకి పంపిస్తారా?" అంటూ ఆకాశ్ చోప్రా ప్రశ్నించాడు. "జహీర్ ఖాన్ మాట్లాడుతూ.. "ప్రతి ఒక్కరూ శ్రేయస్ ఇన్నింగ్స్ గురించి చర్చిస్తున్నారు. కానీ నిజానికి అతడు ఎదురుదాడి చేసిన తీరు అద్భుతం. అయ్యర్ క్రీజులోకి వచ్చే సమయానికి.. భారత జట్టు రెండు వికెట్లను కోల్పోయింది. అలాంటి సమయంలో ఎవరైనా క్రీజులోకి వస్తే కాస్త నెమ్మదిగా





ఆడుతుంటారు. కానీ, శ్రేయస్ అలా చేయలేదు. అతడి ఆత్మవిశ్వాసం అద్భుతం. ప్రత్యర్థిపై దూకుడుగా ఆడాడు. అస్సలు వెనకడుగు వేసేదే లేదంటూ దూసుకుళ్లాడు. జట్టు విజయం సాధించడానికి కారణం గిల్, అయ్యర్ భాగస్వామ్యం. కాబట్టి సూపర్ ఫామ్‌లో ఉన్న బ్యాటర్‌ను పక్కనపెట్టడం కరెక్ట్ కాదు" అని జహీర్ పేర్కొన్నాడు.




## అందాలతో వేడెక్కిస్తున్న మాళవిక శర్మ

టాకీస్: మాళవిక శర్మ అంటే తెలియని సినీ అభిమాని ఉండరు. చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ, తన గ్లామర్‌తో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది ఈ అమ్మడు. మాళవిక శర్మ 1999 జనవరి 26న ముంబైలో జన్మించింది. ఆమె న్యాయ వాది కూడా. ఆమె రిజ్వీ లా కాలేజీ నుండి క్రిమినాలజీలో స్పెషలైజేషన్‌తో బ్యాచిలర్ ఆఫ్ లాస్ డిగ్రీని పొందింది. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన మాళవిక శర్మ, ఆ తర్వాత సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. మాళవిక శర్మ ప్రధానంగా తెలుగు, తమిళ సినిమాల్లో నటించింది. ఆమె 2018 లో రవితేజతో కలిసి "నేల టిక్కెట్" చిత్రంలో నటించడం ద్వారా తెలుగు తెరకు పరిచయం అయ్యింది. ఆమె "రెడ్" ,"కాఫీ విత్ కాదల్" ,'హరోం హర , భీమా వంటి చిత్రాలలో నటించింది.అయితే ఈ సినిమాలు బాక్సాఫీస్ పెద్దగా విజయాన్ని నమోదు చేయలేకపోయాయి. దీంతో మాళవిక శర్మ కెరీర్ అను కున్నంతస్థాయిలో సక్సెస్ కాలేకపోయింది. మాళవిక శర్మ చేతిలో పెద్దగా సినిమాలు లేకపోయినప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం చురుకుగా ఉంటుంది.మాళవిక శర్మ ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా తన అభిమానులతో టచ్‌లో ఉంటుంది. ఇదే సమయంలో తన వ్యక్తిగత విషయాలతో పాటు, తన సినిమా విషయాలను సైతం అభి మానులతో సోషల్ మీడియా ద్వారా పంచుకుంటుంది. తన లేటెస్ట్ ఫొటోలను సైతం అభిమానులకు షేర్ చేస్తుంటుంది. తాజాగా మాళవిక శర్మ తన లేటెస్ట్ ఫొటోషూట్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసింది.మరోసారి తనదైన హాట్‌నెస్ అభిమానులకు కిక్ ఇచ్చింది. బ్లూ కలర్ ఔట్ ఫిట్‌లో కనిపించి అదరగొట్టింది. లోపల్ బ్రా లేకుండా షట్ ఓపెన్ చేసి మరి తన అందాలను చూపించింది. ఈ ఫొటోలపై నెటిజన్లు పలు రకాలుగా స్పందిస్తున్నారు. పరఫెక్ట్ ఫిగర్ అని కొందరు కామెంట్స్ చేస్తుంటే, అన్ని మాకే చూపిస్తే రేపు పెళ్లి అయిన తర్వాత నీ భర్తకు ఏం చూపిస్తావు అంటూ మరి కొందరు కామెంట్స్ చేస్తున్నారు.



## 'లైలా' ప్రీరిలీజ్ ఈవెంట్‌కు 'మెగాస్టార్'

### ఇన్‌స్టా పోస్టుతో కన్ఫర్మ్ చేసిన విష్వక్ సేన్

టాకీస్: టాలీవుడ్ యంగ్ హీరో విష్వక్ సేన్, దర్శకుడు రామ్‌నారాయణ్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం 'లైలా'. ఈ మూవీలో తొలిసారి విష్వక్ లేడీ గెటప్‌లో కనిపించనున్నారు. ఈ మూవీ ప్రేమికుల రోజు సందర్భంగా ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే చిత్ర బృందం ప్రచార కార్యక్రమాలను జోరుగా నిర్వహిస్తోంది. త్వరలోనే ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు.

అయితే, వేడుకకు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా రాబోతున్నారని ఇటీవల వార్తలు వచ్చాయి. వాటికి బలం చేకూరుస్తూ తాజాగా హీరో విష్వక్ సేన్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా చేసిన పోస్టు ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఈ పోస్టు ద్వారా ఆయన ప్రీరిలీజ్ ఈవెంట్‌కు చిరు చీఫ్ గెస్ట్ అని కన్ఫర్మ్ చేశారు. నిర్మాత సాహు గారపాటి, విష్వక్సేన్ మెగాస్టార్ ఇంటికి వెళ్లి ఆయనను ప్రీరిలీజ్ ఈవెంట్‌కు ఆహ్వానించారు. దీనికి చిరంజీవి కూడా ఓకే చెప్పినట్లు తెలిపారు. ఆయనకు పూల మాల వేసి, ఓ బహుమతి ఇచ్చారు. ఈ సందర్భంగా తీసిన ఫొటోలను విష్వక్ తన ఇన్‌స్టా ఖాతా ద్వారా పంచుకున్నారు. "మా ఆహ్వానాన్ని మన్నించి 'లైలా'కు మద్దతు ఇవ్వడానికి వస్తున్న మెగాస్టార్ చిరంజీవి గారికి ధన్యవాదాలు. సినిమాకు మీరు ఎల్లప్పుడూ బేషరతుగా మద్దతు ఇస్తున్నందుకు చాలా కృతజ్ఞతలు" అని విష్వక్ సేన్ తన్ ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చారు.

## లైగర్‌లో అనవసరంగా నటించా : అనన్య పాండే

టాకీస్: రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ కెరీర్‌లో బిగ్గెస్ట్ డిజాస్టర్ 'లైగర్'. ఆ సినిమా ప్రస్తావన తీసుకురావడానికి కూడా అందులో నటించిన నటులు, టెక్నీషియన్స్ సాహసం చేయరు. భారతీయ సినిమా చరిత్రలో మోస్ట్ ట్రోలింగ్ కు గురైన సినిమా ఇది. కాగా ఈ సినిమాతో బాలీవుడ్ యాక్ట్రెస్ అనన్య పాండే తెలుగులో డెబ్యూ చేసింది. ఇది ఆమె ఫస్ట్ పాన్ ఇండియన్ ప్రాజెక్ట్. ఈ సినిమా ప్రమోషన్స్ లో విజయ్, అనన్యల మధ్య కెమిస్ట్రీ చూసి ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ అంతా షాక్ అయ్యింది. కానీ.. ఈ సినిమా గురించి ఆమె చేసిన కామెంట్స్ ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ఇంతకు ఏం జరిగిందంటే..అనన్య పాండే నెపో బేబీ అని ఇండస్ట్రీలోకి రాగానే చాలా విమర్శలను ఎదురుకుంది. కెరీర్ ఆరంభంలో ఆమె స్టోరీ సెలెక్షన్ బెడిసికొట్టడంతో సినీ అభిమానులు రెచ్చిపోయి మరి ట్రోలింగ్ చేశారు. ఇదంతా ఒక ఎత్తు అయితే.. లైగర్ మరో ఎత్తు.. భారీ అంచనాల మధ్య పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఈ సినిమాకు కరణ్ జోహార్, ఛార్మి నిర్మాతలుగా వ్యవహరించారు. హాలీవుడ్ తోప్ మైక్ టైసన్ నటించాడు. కానీ.. కథ, కథనం, నటన అన్ని తేలిపోయాయి. దీంతో సినిమా అట్టర్ ఫ్లాప్ గా నిలిచింది. తాజాగా అనన్య పాండే తండ్రి, బాలీవుడ్ నటుడు చంకీ పాండే ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "అనన్యకు ఈ సినిమా ఆఫర్ వచ్చినప్పుడు అసౌకర్యంగా ఫీలైంది. ఆ పాత్రకు తాను సెట్ కానని, చిన్న పిల్లలా కనిపిస్తానని భావించింది. కన్ఫ్యూజన్ లో ఉండిపోయింది. నా దగ్గరకు వచ్చి 'పాపా.. ఈ పాత్ర చేయడానికి నేను చాలా చిన్నదాన్ని' అని అంది. కానీ ఈ సినిమా చేయమని నేను చెప్పాను. ఇది పెద్ద కమర్షియల్ సినిమా అని, సక్సెస్ అయితే మంచి పేరొస్తుందని ఒప్పించాను" అని అన్నారు. అంతకు ముందు ఓ షోలో అనన్య కూడా మాట్లాడుతూ.. పేరెంట్స్ చెప్పడంతోనే ఈ సినిమా చేశాను అంది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సినిమా ఫ్లాప్ కావడంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని పలువురు మండిపడుతున్నారు. హిట్ అయ్యుంటే వేరేలా చెప్పుకునేవారని అభిప్రాయాలని వ్యక్తపరుస్తున్నారు. కాగా అనన్య పాండే ఈ ఏడాది నెట్‌ఫ్లిక్స్‌లో కంట్రోల్ అనే అద్భుతమైన సినిమాతో ముందుకు వచ్చింది. దీనికి విమర్శకుల నుండి ప్రశంసల జల్లు కురిసింది.




## సమంత చాలా దురదృష్టవంతురాలు: శోభిత

టాకీస్: యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య ప్రస్తుతం గీత ఆర్ట్స్ బ్యానరులో అల్లు అరవింద్ భారీ బడ్జెట్ తో నిర్మించిన తండేల్ సినిమా థియేటర్లలో విడుదలై మంచి టాక్ తెచ్చుకుంది. తాజాగా ఈ సినిమా గురించి అక్కినేని కొత్త కోడలు శోభిత ధూళిపాళ సామాజిక మాధ్యమంలో పోస్ట్ పెట్టింది. ఈ సినిమా కోసం తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని, థియేటర్లలో ఈ సినిమా కచ్చితంగా చూస్తానని చెప్పింది. నాగచైతన్య-సాయిపల్లవి ప్రేమకథను వెండితెరపై చూసి ఆస్వాదిస్తానని ఆ పోస్ట్ లో పేర్కొంది. ఈ సినిమా షూటింగ్ జరిగినన్ని రోజులు నాగచైతన్య తండేల్ పైనే దృష్టి పెట్టారని, ఇప్పటివరకు తాను నాగచైతన్యను గడ్డంతో చూసి విసుగెత్తిందని, ఇకనైనా గడ్డం తీయి సామీ.. నీ ముఖం దర్శనం చేసుకుంటాను అంటూ రాసుకొచ్చింది. తండేల్ చిత్రంలోని అసాధారణమైన ప్రేమ కథను అందరూ చూసేవారు తాను ఎదురుచూడని, విడుదల రోజే చూసేస్తానని చెప్పింది. అయితే ఒకనొక సందర్భంలో సమంత చాలా



దురదృష్టవంతురాలు అని శోభిత చేసిన వ్యాఖ్యలు వైరలవుతున్నాయి. వివాహమై రెండు నెలలవుతోంది. కొత్త కోడలుగా అక్కినేని కుటంబంలో మంచిపేరు తెచ్చుకుంది. వివాహమైన తర్వాత ఇటీవలే తొలిసారిగా ఈ జంట బయట దర్శనమిచ్చింది. నాగచైతన్య-శోభిత చాలా సంతోషంగా ఉన్నారని దీన్నిబట్టి అర్థమవుతోందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అక్కినేని లాంటి పెద్ద కుటుబంలోకి కోడలిగా అవకాశం వస్తే సమంత చాలా దురదృష్టవంతురాలై దాన్ని పోగొట్టుకుందంటూ వ్యాఖ్యానిస్తున్నారు. ఏదేశమైనప్పటికీ శోభిత ధూళిపాళ చాలా అదృష్టవంతురాలంటున్నారు. నాలుగు రోజుల క్రితం జరిగిన ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు అల్లు అర్జున్ హాజరు కావాల్సి ఉన్నప్పటికీ అభిమానులు భారీ స్థాయిలో వస్తే తొక్కిసలాట జరుగుతుందనే ఉద్దేశంతో ఆయన రాలేదంటున్నారు.

## ఇక తెరపైకి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ



టాకీస్: నందమూరి బాలకృష్ణ వరుసగా సినిమాలు చేస్తూనే మొన్నటివరకు అన్‌స్టాపబుల్ షో చేశారు. దీంతోపాటు తన తనయుడు మోక్షజ్ఞను వెండితెరకు పరిచయం చేసే పనుల్లో బిజీగా ఉన్నారు. పద్మభూషణ్ అవార్డు అందుకున్న తర్వాత రెట్టించిన ఉత్సాహంతో ఉన్న బాలయ్య తన కొడుకును స్టార్ హీరోగా తీర్చిదిద్దాలంటే తొలి సినిమాగా ఎటువంటి నిర్ణయం తీసుకోవాలనే యోచనలో ఉన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రయత్నంలో వర్మ ప్రశాంత్ వర్మతో సినిమా అని వార్తలు వచ్చినప్పటికీ అతను డబ్బులు భారీగా డిమాండ్ చేశాడని, తన అసిస్టెంట్ తో సినిమా చేయిస్తానని, తాను దర్శకత్వం వహించనని, కథను మాత్రమే ఇస్తానని... ఇలా అనేక రకాలుగా వ్యవహరించడంతో అతనిపై బాలయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి రెండు పీకినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ సినిమాకు సంబంధించిన అప్ డేట్ తాజాగా వచ్చింది. ప్రీ ప్రొడక్షన్ పనులన్నీ పూర్తిచేసుకొని త్వరలోనే సెట్స్ పైకి అడుగుపెట్టబోతోంది. ప్రశాంత్ వర్మ ఈ సినిమాను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని దర్శకత్వం వహించనున్నారని, బాలయ్య తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడాలనే ప్రయత్నాల్లో ఉన్నారని వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాకు నిర్మాత ఎవరు అనేది ఇంకా ఖరారు కాలేదు. ఆమె అయితే మోక్షజ్ఞ సరసన బాగుంటుందంటున్నారు మోక్షజ్ఞ సరసన హీరోయిన్ గా శ్రీలీల నటిస్తుందని గతంలో వార్తలు వచ్చాయి. అయితే శ్రీలీల వద్దని, మీనాక్షి చౌదరి అయితే బాగుంటుందంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. గోట్, లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలతో బ్లాక్ బస్టర్లను అందుకుందని, తను మోక్షజ్ఞ సరసన హీరోయిన్ అయితే వీరిద్దరి కాంబినేషన్ అదిరిపోతుందని అంటున్నారు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.